నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

సోమవారం సెప్టెంబర్ 30, 2024

ప్రపంచ గుండె ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-వరంగల్

కాకతీయ మెడికల్ కాలేజ్ ఆవరణంలో ఉన్న పిఎంఎస్ఎస్వై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రపంచ గుండె దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ్ కుమార్‌రెడ్డి ఎంజీఎం సూపర్ ఇండెంట్ సి.హెచ్ మురళి హాజరు కాగా ఈ కార్యక్రమాన్ని కార్డి యాలజీ విభాగాధిపతి డాక్టర్ మమతరెడ్డి ఆధ్వర్యంలో గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వద్దులనే కాకుండా గుండె జబ్బులు ప్రమాదంగా, వేగంగా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతుందని, గుండె సంబంధిత వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రమాద కారణమవుతు న్నాయని అన్నారు.ప్రతి రోజూ వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ వంటి వి 30 నిమిషాల శారీరక శ్రమను ప్రతిరోజు చేయాలని రోగులకు సూచించారు. ఒత్తిడిని తగ్గించడానికి యోగ, ధ్యానం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ మమతా రెడ్డి, డాక్టర్ రామ్ రెడ్డి, డాక్టర్ సజన్, డాక్టర్ రితీష్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రోషన్ పాల్గొన్నారు.



జిల్లాలో మొదటి స్థానంలో సహకార సంఘం

-చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్

నవతెలంగాణ-ఖానాపురం

రైతులకు అండగా ఉంటూ ఎరువులు, ధాన్యం కొనుగోలులో ప్రాథమిక సహకార సంఘం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండ లంలోని రైతులకు ఎరువులను సకాలంలో అందించి అండగా నిలుచామని అన్నారు. పెట్టుబడికి అవసరమైన రుణాలను రైతులకు సహకార సంఘం ద్వారా అందించి చేయూతగా నిలిచామని గుర్తు చేశారు. వ్యవసాయ సహకార సంఘ అభివద్ధికి ఎంతగానో కషి చేశామని తెలిపారు. అనంతరం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సహకార సంఘం ద్వారా రైతులకు సమస్యలు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. బుధరావుపేట గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీలకు, సర్పంచులకు శాలువా కప్పి, మెమోంటో అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవినేని వేణు కష్ణ, సీఈవో ఆంజనేయులు, డైరెక్టర్ సునీత, సాంబయ్య, రాజు, కుమారస్వామి, అచ్యుతం రవీందర్‌రావు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులతో పాటు సంఘ బాధ్యులు, రైతులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మండలం పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా కషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అమలవుతున్న పథకాలు అన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు రతన్ రావు, మాజీ సర్పంచ్ బీలు నాయక్, మాజీ ఎంపీపీ రంగయ్య, రేవతి, కోఠి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు జిల్లా కనకయ్య, నరేడ్ల సంతోష్, పోకల శంకర్, ఎండీ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో స్నేహభావం పెంపు

సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట, నెక్కొండ రెండు మండలాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను జల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి తన తల్లిదండ్రులు దివంగత తొగరు గోవర్ధన్‌రెడ్డి-విజయ దంపతుల జ్ఞాపకార్థం షీల్డ్‌లను అందించి అభినందించారు. క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర చారి, పిడి సారంగపాణి, ఉపాధ్యాయులు జగన్మోహన్, అనిత, శైలజ, అశోక్, పద్మావతి, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, స్వప్న, కమల, రమేష్, సతీష్, సుజాత, వెంకటేష్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారు రాజరాజేశ్వరస్వామి దేవాలయం సమీపంలో ఆదివారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యం, బొలెరో వాహనం స్వాధీనం చేసుకొని మాలోత్ రాజేందర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం విక్రయించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రభుత్వ భూమిని అధికారులు పరిరక్షించాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని హనుమాన్ బజార్‌లో ట్రాన్స్ఫార్మర్ వద్ద అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని అధికారులు పరిరక్షించి కాపాడాలని శ్రీఆంజనేయ కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు సుదనపు సారయ్య, కాలనీవాసులు కోరారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ నెక్కొండ పట్టణ కేంద్రంలోని హనుమాన్ బజార్‌లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమి సుమారుగా 180గజాల స్థలం ఉండగా ఆ భూమిని అనేకాంతం చేసేందుకు పలువురు యత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమికి హద్దుల ప్రకారం గతంలో తాజా మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమునా రంజిత్‌రెడ్డి, దివంగత మాజీ వైస్ ఎంపీపీ రామారపు పుండరీకం ఆ భూమికి ప్రభుత్వ భూమిగా బోర్డు నాటించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు. కానీ ఆ ఫెన్సింగ్, బోర్డును ఏడాది క్రితం కొందరు ఓ సంఘానికి చెందిన పలువురు తొలగించి ఎత్తుకెళ్లారనీ, ఓ సంఘానికి చెందిన కొందరు 76గజాలు మాత్రమే కొనుక్కొని వెంబడి ఉన్న ప్రభుత్వ భూమిని కలుపుకొని 130గజాలుగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని,గత రికార్డుల ప్రకారం సర్వే చేసి గ్రామపంచాయతీ ఆధీనంలో తీసుకొని హద్దుల ప్రకారం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో గంధం రాజు, లైసెట్టి వినయ్, బెజ్జంకి శ్రీనివాస్, ఈ.రాజు, అశోక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా వృత్తి పింఛన్ ఇవ్వాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

50ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ ఇవ్వాలని కల్లుగీతా కార్మిక సంఘం ములుగు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో రాంపూర్ ఏరియాలో. గీత కార్మికుల సమావేశం సొసైటీ అధ్యక్షులు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి కార్యదర్శి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ, ప్రతి ఒక్క గీత కార్మికునికి మోపేడ్ బైకులు ఇవ్వాలని, ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా తాటి చెట్లు ఎక్కుతున్నా ప్రతి ఒక్కరికి సెఫ్టి మొకులు ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జక్కు నర్సయ్య గౌడ్, బుర్ర వేణుగౌడ్, బొమ్మగోని జగదీశ్వర్‌గౌడ్, జక్కు మొగిలిగౌడ్, మెరుగు సుధాకర్ గౌడ్, పూజారి నర్సయ్యగౌడ్, ధోనికెలా మల్లికార్జున్‌గౌడ్, చిదురాల దుర్గ ప్రసాద్, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పూజారి సారంగంగౌడ్, జక్కు వేణుగౌడ్, నాతి సూరయ్యగౌడ్ పాల్గొన్నారు.



కమ్యూనిజంతోనే ప్రజల బతుకుల్లో మార్పు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

ఆర్థిక సమతలు తొలగిపోయి ప్రజలు సుఖ శాంతులతో బతకాలంటే ఎర్రజెండ ద్వారానే సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల అన్నారు. వరంగల్ ఏసిరెడ్డి నగర్‌లోని రఘునాథ్ భవన్‌లో ఏసి రెడ్డి నగర్ సీపీఐ(ఎం) పార్టీ శాఖ మహాసభ కొడాలి సదా నందం అధ్యక్షతన మహాసభ నిర్వహించారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం రక్షించ బడాలన్నా, దాని మౌలిక ఆశయాలు లౌకికతత్వం కాపాడబడాలన్నా, సామాజిక న్యాయం పెంపొందించబడాలన్న, సాంఘిక రాజకీయ ఆర్థిక అస మానతలు తొలగిపోయి ప్రజలు సుఖ శాంతులతో బతకాలంటే అది ఎర్ర జెండా ద్వారానే కమ్యూ నిజం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రజలను పాలిస్తున్న బూర్జువా పార్టీలు ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే ఉపయోగించు కుంటు న్నాయని తెలిపారు.ఈ దేశంలో ఇంకా కులతత్వం మతతత్వం ప్రాంతీయతత్వం హెచ్చరిల్లిపోయి ప్రజల మధ్య అనైక్యత పెంపొందడానికి కారణం పాలక పార్టీలు వాటిపైన సరియైన శ్రద్ధ పెట్టకపోవడమే అని అన్నారు. ప్రజలందరికీ విద్యా వైద్యం భూమి బుక్తి ఉద్యోగం కల్పించబడాలంటే అది ఎర్రజెండా పాలనలో కమ్యూనిస్టులు ఆధ్వర్యంలోనే జరుగు తుందని తెలిపారు. ఎసిరెడ్డి నగర్ పరిధిలో రామా సురేందర్, కుసుమా రఘునాథ్ లాంటి మహనీ యులు సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు చేసి ప్రజల కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో పార్టీ నిర్మా ణాన్ని పెంచడంలో అందరూ కషి చేయాలని కోరారు. నూతన కార్యదర్శిగా నాగపురి వెంకటే శ్వర్లుని ఎన్నుకున్నామని తెలిపారు.ఈ మహాసభలో ససీపీఐ(ఎం) నాయకులు వలదాసు దుర్గయ్య, లక్ష్మీ, రాధమ్మ, నీలమ్మ, యాకమ్మ, అబ్రహం, సునీత, మల్లన్న, యాకయ్య పాల్గొన్నారు.



మోహన్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

బద్దం మోహన్‌రెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో శనివారం రాత్రి అనారోగ్యంతో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు బద్దం మోహన్ రెడ్డి మృతి చెందారు. ఆ పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, గ్రామ కమిటీ కార్యదర్శి కదారి నాగరాజుల ఆధ్వర్యంలో మోహన్‌రెడ్డికి ఘన నివాళు లు అర్పించి పార్టీ లాంఛనాల ప్రకారం అంత్య క్రియలు నిర్వహించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీని అంటిపెట్టుకొని పార్టీ కార్యక లాపాలలో చురుకైన పాత్ర పోషించిన నాయకుడు మోహన్‌రెడ్డి అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్ని శలు కృషి చేసిన మోహన్‌రెడ్డి సేవలు చిరస్మర ణీయమని అన్నారు. ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతాంగా పోరాటాలలో మోహన్‌రెడ్డి పాత్ర చిరకాలం గుర్తుండి పోతుందని అన్నారు. మోహన్‌రెడ్డి ఆశయాల సాధనే మనం ఇస్తున్న నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొని జోహార్లు అర్పించారు.



గ్రామంల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆదివారం తిమ్మంపేట సిపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు రాకపోవడంతో అంధకారంలో మగ్గుతుందని,వెంటనే అధికారులు వెంటనే స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం చేసినప్పటికీ సైడ్ బర్మ్ పనులు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, మండల కార్యదర్శి బోళ్ల సాంబయ్య, నాయకులు అక్కపెల్లి సుధాకర్, మొగిలిగిన్నె సాంబయ్య, జన్నయ్య, సాంబయ్య, కోటి, సోడారపు మొగిలి పాల్గొన్నారు. అనంతరం సుపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా అక్కపెల్లి సుధాకర్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాజీపేట 61వ డివిజన్‌లోని సిద్ధార్థ నగర్‌లోని అసోసియేషన్ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో రూ.22.60 లక్షలతో రాణి రుద్రమా దేవి మహిళ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాణి రుద్రమదేవి పౌరుషం పోటీ తత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఓరుగల్లు బిడ్డలుగా మహిళలందరూ అన్ని రంగాల్లో ముందుండా లన్నారు. రాణి రుద్రమదేవి పోరాట పటిమను పునికి పుచ్చుకోవాలన్నారు. ప్రజాప్రభుత్వంలో మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వ కీలక శాఖల్లో మంత్రులు, మేయర్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ మహిళలేనన్నారు. రాణి రుద్రమాదేవి కమ్యూనిటీ హాలు అన్ని కార్యక్రమాలకు వేదికగా మారాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబూ బాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదెపాక రమేష్, అసోసియేషన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు వాసుదేవరెడ్డి, సాగరిక రమాకాంత్, హేమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ పోలీసు చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు

పంపిణీ చేసిన ట్రాఫిక్ ఏసీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ట్రాఫిక్ పోలీసుల చేతులకు బాడీ వార్న్ కెమెరాలు అందాయి. ఆదివారం ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ బాడీవార్న్ కెమెరాలను ట్రాఫిక్ సిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మందు బాబులను కట్టడి చేయడానికి ఈ కెమెరాలను వినియోగిస్తామన్నారు. ఇకపై మందుబాబులు జాగ్రత్తగా వుండాలన్నారు. త్రినగరాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో శాంతి భద్రతల పర్యవేక్షణలో విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి ఎదురయ్యే సమస్యలను, దాడులను నియంత్రించి పోలీసు అధికారులు పారదర్శకంగా విధులు నిర్వ హించేందుకు గాను ఈ కెమెరాలను సిబ్బందికి అంద చేయడం జరిగిందన్నారు. బాడీ వార్న్ కెమెరాలను పోలీసు కమిషనరేట్‌లోని మూడు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు మూడు చొప్పున అందచేశారు. తనిఖీల సమయంలో ఎవరైనా వాహనదారులు పోలీసులపై దాడులకు దిగినా, పోలీసు అధికారుల విధులను ఆటంకపరిచిన ఈ కెమెరాలు సంఘటన స్థలంలో జరిగిన వాస్తవాలను చిత్రీకరించడం జరుగు తుందన్నారు. తనిఖీల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు అణువుగా వుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు రామకృష్ణ, షూకూర్, నాగబాబు పాల్గొన్నారు.



జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

వైద్య శిబిరానికి జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన

నవతెలంగాణ-ములుగు

నిరుపేదల బతుకుల్లో మార్పులు తీసుకు రావడం కోసం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భూక్య జంపన్న నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కషి చేస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డు సమీపంలో ఉన్న జంపన్న చారి టబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబా ద్‌లోని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి జిల్లా వ్యాప్తంగా 352 మంది వృద్దులు, మహిళలు హాజరు కాగా డాక్టర్ ప్రణయ్ నేతత్వంలోని డాక్టర్ల బందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 70మందికి ఆపరేషన్ నిమిత్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా హైదం బాద్‌కు తరలించి చికిత్స అందించనున్నట్టు తెలిపారు. మిగిలిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం భూక్య జంపన్న మాట్లాడుతూ త్వరలో మరొక మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గుండారపు రాజు, అన్నారపు నాగర్జున, బాదావత్ రాజ్‌కుమార్, కొడపాక మహేందర్, నాజర్, విక్రమ్, శ్రీనివాస్, సాగర్, నేరెళ్ల శ్రీకాంత్‌తో పాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించు కోవాలని, విద్యాభివద్ధిలో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రజ్ఞా కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో నవోదయ సామర్థ్య పరీక్ష నిర్వహించగా 58 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నట్లు చెప్పారు. పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు యశ్వంత్, అకిరా నందన్, మనస్విని, మోక్షజ్ఞ, మనస్విని, రిషిక్‌లకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జ్ ఉష, అడ్మిషన్ ఇంచార్జ్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు డి.దేవేందర్ ,బి.మధుకర్ పాల్గొన్నారు



ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి

నవతెలంగాణ-తాద్వాయి

ఏజెన్సీలో ఆదివాసి చట్టాలను అమలు చేయాలని తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తుడుందెబ్బ మండల కమిటీ అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షలు పాయం కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో 5వ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలు నివ సిస్తున్న 9 మండలాల్లో కోయ, నాయక్ పోడు, చెంచు, రాజ్ గోండు, గుట్ట కోయ లు నివసిస్తున్నరని, ఈ ప్రాంతంలో 1/70, పేసా, చట్టాలను అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ షెడ్యూల్ ప్రాంతానికి చైర్మన్ గా ఉన్న కలెక్టర్ కూడా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని వారు ఆవేదన చెందారు. ఈ 5వ షెడ్యూల్ భూబాగంలో అక్రమ వలస వాదులు ప్రవేశించి, వనరులను దోపిడీ చేస్తూ, హక్కుల ఉల్లాంఘన జరుగుతుంటే, జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. స్థానికంగా ఉండే తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్సై, ఏవో లకు ఏజెన్సీ చట్టాలుపై అవగాహనా లోపంతో, ఏజెన్సీ చట్టాలు అమలు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తూన్నారని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతానికి చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ ఏజెన్సీలో చట్టాలు అమలయ్యేలా విధులు నిర్వహిస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నెబెల్లి గణేష్, నాయకులు కొప్పుల జగన్, గౌరబోయిన మోహన్ రావు, చర్ప రవి, కుర్సం రవి, అల్లెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సంప్రదాయాలకు కట్టుబడి ఉండాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ప్రతి ఒక్కరు వారి సంస్కృతి సాంప్రదాయాలకు కట్టుబడి ఉండాలని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలోని రామాలయం వీధిలో గల గ్రామ దేవత ముత్యాలమ్మకు నూతన వస్త్రాలతో పాటు మంగళ సూత్రాలను అందించి ఎస్సై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల మతాలకు అతీ తంగా అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉంటూ ఇలాంటి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ముత్యా లమ్మ గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఎస్ఐని పలువురు అభినందించారు. కార్య క్రమంలో గ్రామ పెద్దలు రతన్‌కుమార్, కొండాయ్ రమేష్, దుర్గం శ్రావణ్, నగేష్, దుర్గం దుర్గారావు, గణేష్, కన్నేశ్వరరావు, సునార్కాని శ్రీను, కొండగొర్ల దుర్గయ్య పాల్గొన్నారు.



సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

మండల వ్యాప్తంగా 36సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామాలకు ప్రజలకు పూర్తి రక్షణ కల్పిస్తున్నట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపించిన వారికి ఆశ్రయం ఇస్తే నేరంగా పరిగణించబడుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినట్లు తెలిస్తే సీసీ కెమెరాలు ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు.

జర్నలిస్టు కోటాలో రామప్ప చైర్మన్ పదవీ భర్తీ చేయాలి

రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్‌రావు

నవతెలంగాణ-ములుగు

ప్రపంచ వారసత్వ సంపద, యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయుల కట్టడం రామప్ప దేవాలయ కమిటీ చైర్మన్ పదవీని జర్నలిస్ట్ కోటాలో భర్తీ చేయాలని రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకిరెడ్డి రామ్మోహన్‌రావు ప్రభుత్వాన్ని, మంత్రి సీతక్కను కోరారు. ఈ మేరకు రామ్మోహన్ రావు ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమ స్యలను ప్రభుత్వం, అధికారుల దష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించే జర్నలిస్ట్‌లకు అవకాశం ఉన్నచోట నామినేటెడ్ పదవులు కేటాయించి వారి స్థాయిని మరింత పెంచాలని కోరారు. వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్పపై ఎన్నో విధాలుగా వార్తలు రాసి దేవాలయం అభివద్ధికి కషి చేసిన వెంకటాపూర్ జర్నలిస్టుల సేవలు మరువలేనివని కొనియాడారు. అలాంటి జర్నలిస్టులకు తగిన గుర్తింపు దక్కాలంటే రామప్ప ఆలయ కమిటీ చైర్మన్ పదవీని జర్నలిస్ట్ కోటాలో భర్తీ చేయాలని కోరారు.



దౌర్జన్యానికి పాల్పడితే సహించం

నవతెలంగాణ-మంగపేట

వత్తి ప్రమాణాలు పాటించే అధికారులపై, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే విలేకరులపై దౌర్జన్యానికి దాడులకు పాల్పడితే సహించబోమని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడు ముల లక్ష్మీనారాయణ హెచ్చ రించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడారు. మండ లంలోని కమలాపురం గ్రామంలో గల బిల్ట్ కర్మాగారం ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న దుకాణ సము దాయాల నుండి రాధా స్టీల్ యాజ మాన్యం అక్రమంగా విద్యుత్ విని యోగించు కుంటున్నదని అందిన సమాచారం మేరకు వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన సబ్ స్టేషన్ ఏఈని అడ్డుకోవడమే కాకుండా సమాచారం తెలుసు కునేందుకు వెళ్లిన విలేకరులపై రాధా స్టీల్‌కు చెందిన సెక్యూరిటీ గార్డులు వారికి వత్తాసు పలుకు తున్న కాంగ్రెస్ నాయకులు దాడు లకు పాల్పడడం సమంజసం కాదని విమర్శించారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క పేరు చెప్పుకొని దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. దౌర్జ న్యాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లక్ష్మీ నారా యణ డిమాండ్ చేశారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గౌడ విద్యార్థులు రాణించాలి : గోపా

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గౌడ విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని గోపా రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బండి సాయన్నగౌడ్ అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని కాకతీయ గౌడ హాస్టల్ భవనంలో 2023 - 24కు గాను పదవ తరగతిలో 10జీపీఏ సాధించిన 10మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రశంసాపత్రం, మెమొంటో అందజేసి సత్కరించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కౌండిన్య పరపతి సంఘం సహకారంతో ఒక్కో విద్యార్థికి రూ.2000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా బండి సాయన్నగౌడ్ హాజరై మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడ్డ గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న, కౌండిన్య పరపతి సంఘాన్ని అభినందించారు. సర్దార్ సర్వాయి పాపన్న, కౌండిన్య పరపతి సంఘం అధ్యక్షుడు అంబాల సూర్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈవి గోడిశాల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, కేయూ పాలకమండలి సభ్యులు చిర్ర రాజుగౌడ్, గోపా వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, కౌండిన్య పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గట్టు సత్యనారాయణ గౌడ్‌తోపాటు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కార్మిక హక్కులను హరిస్తున్న యాజమాన్యం

నవతెలంగాణ -హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి ప్రెస్టైస్ కాంక్రీట్ వర్క్స్ యాజమాన్యం కార్మికుల హక్కులను హరిస్తున్నాయని కార్మిక సంఘ నాయకులు గోపనబోయిన సతీష్, తాంగేళ్లపల్లి మహేందర్ ఆరోపించారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని పనిలోకి తీసుకో కుండా, స్థానిక కార్మికులకే పని కల్పించాలని కోరారు. 30 సంవత్సరాలనుండి పని చేస్తున్న స్థానిక కార్మికులను కాదని వేరే ప్రాంతాల నుండి వచ్చిన వారిని యాజమాన్యం పనిలో చేర్పించుకొని నిరుపేద కు టుంబాలతో, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఈ కంపెనీపై ఆధారపడి సుమారు 200 కుటుంబాలు బతుకుతుండేవని తెలిపారు. ఈమధ్య కాలంలో ఒరిసా నుండి తక్కువ వేతనం చెల్లించి వల స కార్మికులను తీసుకువచ్చి, 18 సంవత్సరాల లోపు, 65 సంవత్సరాల పై బడిన వారితో పని చేయించుకుంటున్నారని తెలిపారు. స్థానిక కార్మికులకు దసరా పండుగకు బోనస్ ఇవ్వవలసి వస్తుందని, దసరా ముందు పని లోంచి తీసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వెంట కార్మిక సంఘం నాయకులు మర్రి శ్రీనివాస్, రేణుకుంట్ల రాజేష్, నద్దునూరి అరుణ్, జన్ను ప్రశాంత్, 30మంది కార్మికులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-వేలేరు

ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన వేలేరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వేలేరు ఎస్సై ఏ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం... వేలేరు మండల కేంద్రానికి చెందిన సూత్రపు కనకయ్య (60) ఈ నెల 15న వినాయక పూజ కోసం మోతుకుపూలు తెచ్చేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు హనుమకొండలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషయమించి ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు తిరుపతి ద్వారా వివరాలు సేకరించి పంచనామా చేసి మృతదేహాన్ని అంత్యక్రియలకు అనుమతించినట్టు ఎస్సై తెలిపారు.



30 లీటర్ల నాటుసారా స్వాధీనం, ఒకరి పై కేసు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో పరకాల ఎక్సైజ్ అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన బాబు శివ తిరుపతి 30 లీటర్ల నాటు సారాను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. నాటు సారాను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ దాడులలో ఎస్సై జ్యోతి, కానిస్టేబుల్స్ అఖిల్, దిలీప్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశం అగ్రగామి

నవతెలంగాణ - శాయంపేట

అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ భారతదేశం అగ్రగామిగా నిలిచిందని బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్‌రెడ్డి అన్నారు. శాయంపేట గ్రామంలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం ప్రధాని మోడీ ప్రతినెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కి బాత్ కార్యక్రమాన్ని మండల నాయకులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, నాయకులు చంద్రమౌళి, నవీన్, రాజశేఖర్, రమేష్, రాజేష్, సుధాకర్, సాంబయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల 'అపూర్వ సమ్మేళనం'

నవతెలంగాణ - శాయంపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1972-1977 వరకు 6 వతరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులంతా ఆదివారం మండల కేంద్రంలోని ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ముందుగా నాటి గురువులు మరణించిన వారికి సంతాపం ప్రకటించారు. అనంతరం విద్యార్థులు పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. విద్యాబుద్ధులు బోధించిన వేముల ప్రతాపరెడ్డి, బేరి యాదగిరి, జున్నుతుల ఆదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయన్న, ఎండి సర్వర్ లను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జీ నరసింహరాములు, గొట్టిముక్కుల ప్రభాకర్, బొద్దుల రాజసమ్మయ్య పూజారి సుదర్శన్, రాజయ్య, బిక్షపతి, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రమౌళి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

గుండె ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ప్రతి ఒక్కరు గుండె ఆరోగ్యం పట్ల అవగాహనా కలిగి ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్‌లో మొదటిసారి గుండెకు సంబంధించిన అధునాతన ఇంట్రా విజువల్ అల్ట్రా సౌండ్ పరికరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... మన జీవన శైలిలో వచ్చిన మార్పుల కారణంగా వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు 50 నుండి 60ఏళ్ళు పైబడిన వారిలోనే హార్ట్ ఎటాక్‌లు వచ్చేవని అన్నారు. నేడు స్కూల్ విద్యార్థులలో కూడా హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయని తెలిపారు. దీనికి కారణం ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడికి గురికావడం వంటివి ప్రధాన కారణాలని వివరించారు. ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండలాని, నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్ కుమార్, సర్జన్ అల్లాడి సజన, సెంటర్ హెడ్ ప్రమోద్, ఏజీఎం అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

బాలసముద్రం ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 నుంచి నిర్వహించే బతుకమ్మ పండుగ వాల్ పోస్టర్, కరపత్రాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్క్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి మాట్లాడుతూ... పండుగ వేడుకలకు లైటింగ్, సౌండ్ సిస్టం,మంచి నీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎంపిక చేసిన బతుకమ్మలకు సంబంధించిన వారికి, కోలాటంలో పాల్గొన్న మహిళలలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి బహుమతులు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేస్తామని తెలిపారు. వేడుకలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని, వరంగల్ ఎంపీ కడియం కావ్యను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించినట్టు చెప్పారు. ఏకశిలా పార్కు పరిసర ప్రాంతాల్లోని బాలసముద్రం, అడ్వకేట్స్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, నక్కలగుట్ట మొదలైన ప్రాంతాల మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా పార్కు వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చాడ దశరథ రామ్ రెడ్డి,



ప్రధాన కార్యదర్శి పడాల సోమయ్య, కోశాధికారి సుంచికాల రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి రాజిరెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్, వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు భయాగాని కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

- మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకమండలి బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఆదివారం పరకాల ఆర్టీసీ డిపో నుండి వ్యవసాయ మార్కెట్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరిగిన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ కమిటీ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యేతోపాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల నాయకులు ప్ర



జాప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి నిస్వార్థంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ... పరకాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. పరకాల ప్రాంతం రైతులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని అన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు సాగుదామని చెప్పారు.



పరకాలలో రైతులు క్రయవిక్రయాలు చేయడం వల్ల ఉపాది కల్పనతోపాటు, రవాణా ఖర్చు తగ్గుతుందని అన్నారు. మార్కెట్ ఆవరణలో శిథిలా వ్యవస్థలో ఉన్న గోదామును పరిశీలించి పునర్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్‌కు కోల్డ్ స్టోరేజ్, వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

పరకాల ఏఎంసి వైస్ చైర్మన్‌కు అభినందనల వెల్లువ

నవతెలంగాణ- శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మారేపల్లి రవీందర్ పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రవీందర్‌తో పాటు మండలానికి చెందిన వైద్యుల వెంకటరాజిరెడ్డి, శానం కుమారస్వామిలు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిని స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి అభినందించారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, మోత్కూరి భాస్కర్, కట్టయ్య, బాబు, రంజిత్, ప్రశాంత్, కేయూ విద్యార్థి నాయకుడు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ

పరకాల ఏఎంసీ పాలకవర్గంలో పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకట రాజిరెడి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బాణసంచా కాల్చి కాంగ్రెస్ నాయకులతో కలిసి బైక్ ర్యాలీగా పరకాల మార్కెట్‌కు తరలివెళ్లారు.

కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామంటూ...

మత్స్య సొసైటీ పాలకవర్గం బెదిరింపులు

మత్స్య కార్మికులు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులోని మధ్య తరహా చలివాగు ప్రాజెక్టులో 13 గ్రామాల మత్స్య కార్మికులు చాపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని, చలివాగు ప్రాజెక్టు సొసైటీ నూతన పాలకవర్గం చలివాగు ప్రాజెక్టును కాంట్రాక్టర్‌కు ఇవ్వాలంటూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని మత్స్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చలివాగు ప్రాజెక్టు చైర్మన్ గండి రాజమౌళి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రాజెక్టు చెరువును కాంట్రాక్టర్కు ఇవ్వాలంటూ, లేదంటే మీ సభ్యత్వాలు రద్దు చేస్తానంటూ మత్స్య కార్మికులను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులకోసారి పెద్ద మనుషుల సమావేశం అంటూ, నూతన సభ్యత్వాలు ఇప్పిస్తామంటూ, పెద్దమనుషులను పిలిపించుకొని ఒక్కరికి రూ.500 ఇచ్చుకుంటూ అగ్రిమెంట్‌పై సంతకాలు తీసుకుంటున్నాడని ఆరోపించారు. పెద్దమనుషులు సంతకాలు చేశారంటూ చాపపిల్లలు ఎవరు పట్టవద్దని బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆదివారం పెద్దమనుషుల సమావేశం అని పెద్దమనుషులకు నోటీసులు పంపి, చాపలు పట్టని నాలుగు గ్రామాల పెద్ద మనుషులతో కాంట్రాక్టర్కు ఇస్తామంటూ సంతకాలు తీసుకున్నారన్నారు. 10 ఏళ్ల క్రితమే కాంట్రా



క్టర్ సిస్టమ్‌ను రద్దు చేశారని తెలిపారు. తిరిగి కాంట్రాక్టర్‌కు ఇవ్వాలంటూ కార్మికులను చైర్మన్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. కాంట్రాక్టర్‌కు అప్పగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి సొసైటీ చైర్మన్ బెదిరింపుల నుండి మమ్మల్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పల్లెబోయిన భాస్కర్, కరుణాకర్, పల్లవి రాజు, అల్లం కుమార స్వామి, కుక్కల రవీందర్, దశరథం, మోరే రాజు, పిట్టల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



స్వీయ రక్షణకు కరాటే దోహదం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నయీంనగర్

నేటి పరిస్థితుల్లో ఆడపిల్లలు స్వీయ రక్షణలో కరాటే చాలా దోహదపడుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 58వ డివిజన్ రెడ్డి మ్యారేజ్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం వరంగల్ జిల్లా కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2024 నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి మెడల్స్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతో పాటు మార్షల్ ఆర్ట్స్‌లలో పిల్లలకు నైపుణ్యం కల్పించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, పున్నం చందర్, హనుమకొండ ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు మేరీ, కాంగ్రెస్ నాయకులు మండల సమ్మయ్య, తాళ్లపల్ల రవీందర్, రాజేశ్వర్ రావు, కరాటే మాస్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వరల్డ్ హార్ట్ డే

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా పరిధి నక్కలగుట్టలోని తనిష్క్ జ్యువలర్స్‌లో ఆదివారం వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకొని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఆశా దీప్తి, డాక్టర్ లావణ్య, ప్రముఖ వైద్య నిపుణులు సనత్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత ఆహారం, జీవన విధానం మార్పులతోనే గుండె జబ్బులు నివారించ వచ్చు అన్నారు. తనిష్క్ వారు రానున్న దసరా, దీపావళి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. స్టోర్ బాధ్యులు యశోద నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా హాస్పిటల్ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరల్డ్ హార్ట్‌డే పురస్కరించుకుని హన్మకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్ ముందు ఆదివారం ఏకశిలా హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండెపోటు, రక్షణ పద్ధతులు, సీపీఆర్ విధానంపై అవగాహన కల్పించారు. ఏకశిల హాస్పిటల్ చైర్మెన్ కర్నాకర్‌రెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ రమేష్ ఇంటెన్సివ్ కేర్ హెచ్ ఓ డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్, టీమ్, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ మాదని, డాక్టర్ అనిల్ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య పరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. గుండె పోటుకు కారణం అయ్యే ధూమపానం, మద్యపానం తదితర వాటిపై వివరించారు. హాస్పిటల్‌లో తీవ్ర గుండెపోటు వచ్చి ఆగిన గుండెకి సీపీఆర్ చేసి రక్షించి ఆరోగ్య వంతగా డిశ్చార్జ్ చేసిన విధానాన్ని వివరించారు. ఇలా గుండెపోటు వచ్చిన వారు ఎంతో మందికి తిరిగి ప్రాణం పోశామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి రమేష్ తెలిపారు. డాక్టర్ లావణ్య, డైటిషియన్ డాక్టర్ అనూష, డాక్టర్ వెంకట్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీదేవి, వైద్య బందం వాగ్దేవి,రెమా స్కూల్ ఆఫ్ నర్సింగ్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్, పోలీస్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ప్రతి ఉద్యోగికి విరమణ సహజమేనని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ల ధర్మేంద్ర పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈసందర్భంగా ఆయన పాల్గొని దర్మేంద్రను సన్మానించారు. తాను ఇంటర్ విద్య అభ్యసించిన కళాశాలకు ఎమ్మెల్యే హోదాలో రావడం గర్వంగా ఉందని నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి పాఠశాల విద్య తరువాత ఇంటర్ కీలక మలుపు అన్నారు. ఈ దశలో విద్యార్థులు వారి లక్ష్యాన్ని నిర్దేశించుకుని వెళ్లాలని తెలిపారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ -హసన్‌పర్తి

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం కిట్స్‌లో కెయూ ఇంటర్ కాళాశాల పురుషుల టోర్నమెంట్స్ నిర్వహించారు. రిజిస్ట్రార్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీడా స్ఫూర్తి మెరుగైన నిర్ణయం తీసుకునే నైపుణ్యాలకు దారి తీస్తుందని అన్నారు. జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనడం ద్వారా జాతీయ స్థాయిలో అవకాశాలను పొందవచ్చని తెలిపారు. కేయు పరిధిలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి (పాత) జిల్లాల నుండి 34 కళాశాలల నుండి 800 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

పోరాటాలు ఉధృతం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ఐనవోలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను కొల్లగొడుతూ పెట్టుబడిదారులకు అప్పచెప్పుతున్నాయని, ఇందుకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, మండల కార్యదర్శి కే లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మాదాసి సలీంరాజు హాల్‌లో పార్టీ గ్రామ 3వ మహాసభ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభం సూచికగా పార్టీ జెండాను ఉప్పలయ్య ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన పార్టీ నాయకులకు సంతాపం తెలిపారు. మహాసభకు ముఖ్యఅతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని మండిపడ్డారు. పోరాటం సందర్భంగా రైతులకు మద్దతు ధర ఇస్తామని మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగం, పేదరికం పెరిగిపోతోందని, వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడం కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక అని కొత్త రాగం పాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అములులో జాప్యం చేస్తున్నదని అన్నారు. ఇప్పటివరకు రుణమాఫీ 60శాతంకు మించి జరగలేదన్నారు. రైతు భరోసా అమలు చేయక పోవడంతో రైతులు అప్పుల భారిన పడుతున్నారన్నారు. వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. వరి పంట కోతకు వస్తుండడంతో వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని, తగిన మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని కోరారు. అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ఖరీఫ్ నుండే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కార్యదర్శులుగా దీకొండ ఉప్పలయ్య, మాదాసి పోచమ్మ, సహాయ కార్యదర్శిగా కే నారాయణరెడ్డి, సరోజన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాదాసి యాకూబు, మండల కమిటీ సభ్యులు దర్శనాల సంపత్, కే నారాయణ



రెడ్డి, బొమ్మ కంటి యాకయ్య కే కవిత, మణెమ్మ, రాజు, జక్కుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన



నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆదివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీఓ సంస్థ జాతీయ అధ్యక్షులు ఎన్జీవో అయిలినేని శ్రీనివాసరావు మానవ హక్కులపై అవగాహన కల్పించారు. రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఛైర్మెన్ మరియు ఆర్టీఐ కమిషనర్ ను వెంటనే నియమించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని కోరారు. నేడు మహిళలు, బాలికలపై లైంగిక దాడులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో అసౌకర్యాలపై సమావేశంలో పూర్తిగా చర్చించి, ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన రక్షణ చర్యలపై పూర్తి స్థాయిలో సభ్యులకు అవగాహన కల్పించారు. త్వరలోనే జిల్లా, మండల కమిటీలను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు జి గంగా ప్రసాద్, ఎన్ గంగరామ్, పెద్దపల్లి జిల్లా చైర్మెన్ మాచిడి దిలీప్, జిల్లా సెక్రటరీ కృష్ణమూర్తి, భూపాలపల్లి జిల్లా సభ్యులు కొరిపెల్లి ప్రశాంత్‌రావు, వెన్నంపల్లి మహేష్, సబావత్ నాగరాజునాయక్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు లింగాల రామయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, కారెంగుల బాపురావు, మోటం వెంకటేశ్వర్లు, మెరుగు నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండల అధ్యక్షులుగా లక్ష్మణ్‌గౌడ్

నవతెలంగాణ-చిట్యాల



గౌడ సంఘం చిట్యాల మండల కేంద్ర అధ్యక్షులుగా బుర్ర లక్ష్మణ్‌గౌడ్ గెలుపొందినట్లు గౌడ సంఘం ఎన్నికల జిల్లా నిర్వాహకులు తెలిపారు. ఆదివారం గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గౌడ సంఘం అధ్యక్షుల కోసం ఓట్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం ఓట్లు 106 ఉండగా అందులో105 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ప్రత్యర్థి అభ్యర్థి బుర్ర రఘుగౌడ్ పై బుర్ర లక్ష్మణ్ గౌడ్ అధిక ఓట్లు గెలుపుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఐదు మంది డైరెక్టర్లలో గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల రాజుగౌడ్ ఎన్నుకున్న ట్లు తెలిపారు. డైరెక్టర్లుగా ఆముదాల పెల్లి శ్రీనివాస్, గుర్రపు రాజు, బుర్ర నరేష్ బుర్ర రాజు, బుర్ర నరేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. గీత కార్మికులకు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్‌రావు(మహాముత్తారం)

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం మహా ముత్తారం మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగమల్ల దుర్గయ్య తల్లి లింగమళ్ళ సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



నవతెలంగాణ-మల్హర్ రావు(కాటారం)

కాటారం మండలంలోని పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఆదివారం గుమ్మళ్ళపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కంకణాల రాజిరెడ్డిని, గారేపల్లి గ్రామంలో తైనేని మల్లయ్య ఇటీవల మరణించగా అతని కుటుంబాన్ని, వి6 రిపోర్టర్ రంజిత్ తండ్రి పెండ్యాల ఆనందం ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్దులపల్లి గ్రామంలో గడ్డం మల్లమ్మ, కొత్తపల్లి గ్రామంలో పాగే మల్లయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య తల్లి లింగమళ్ళ సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ఆమె చిత్రపటానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీలు లింగమల్ల శారద, దుర్గయ్య, సమ్మయ్య పార్టీ అధ్యక్షులు సడవలి, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాగిర్తిపేటలో కుక్కల స్వైరవిహారం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోనిభాగిర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామాల్లో గత మూడు రోజులుగా కుక్కల స్వైర విహారం కొనసాగుతుందని ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యులు పసుల వినయ్ కుమార్ తెలిపారు. ఆదివారం బాగిర్తి పేట, దుంపిల్లపల్లి గ్రామాలలో ప్రజలను ఒకే రోజు 55 మందిని వీధి కుక్కలు కరిచాయని, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామాలలో ఒకే రోజు 55 మందిని కరిచి ఆందోళనకు గురి చేశాయని అన్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని. వెంటనే సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

రియల్టర్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్, కాళేశ్వరం, ఉమ్మడి మండలం మహాదేవపూర్‌లో చెరువులు, కుంటలు, పాట్లు అమ్మి పేదల కడుపు కొట్టిన రియల్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెరువులు, కుంటలు, కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను వెంటనే అధికారులు స్పందించి ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో నిర్మాణాలను కూల్చివేయాలని సీఎంఓ, మంత్రి శ్రీధర్‌బాబుకు, హైడ్రా కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు ఆన్లైన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

సీపీఐ(ఎం) రేగొండ మండల కార్యదర్శిగా దేవేందర్



నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలో శనివారం భారత సీపీఐ(ఎం) మండల ప్రథమ మహాసభలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ(ఎం0 జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. మండల కార్యదర్శిగా గుర్రం దేవేందర్ సోషల్ మీడియా కన్వీనర్ గా భిక్షపతి, మండల కమిటీ సభ్యులుగా కోడం శంకర్, గాగుల కుమార్‌స్వామి, యాదిరెడ్డి, లక్ష్మి, మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం దేవేందర్ మాట్లాడుతూ మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి, మండల కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను నెరవేస్తానని అన్నారు.

పాండవుల గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా...

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం రావులపల్లి శివారులోని పాండవుల గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పాండవుల గుట్టను సందర్శించి ట్రెక్కింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతపు సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులను ఆకర్షించేలా ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పన, పర్యాటకుల సౌకర్యార్థం రోడ్లు, పార్కింగ్ స్థలాలు, రిసార్ట్స్ తదితర సౌకర్యాలు కల్పనతో పాటు పర్యాటకులు రాత్రి బసచేసేందుకు కాటేజీలు తదితర సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాండవుల గుట్ట అద్భుతమైన పర్యాటక ప్రాంతమని అన్నారు. మన రాష్ట్రం నుండే కాకుండా దేశవిదేశాల నుండి అత్యధికంగా పర్యాటకులను ఆకర్షించడానికి ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. కృడి రాతి శిల్పాలు, పాండవుల కాలం నాటి నిర్మాణాలను కాపాడటంతో పాటు గుట్టలు దెబ్బతినకుండా రక్షించేందుకు





అవకాశం ఉన్న ట్లు తెలిపారు. పర్యాటకులకు, చరిత్ర ప్రియులకు పరిచ యం చేయడానికి రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేస్తామని, సాంస్కృతిక ప్రదర్శనలు, ఉత్సవాలు నిర్వ హించడం ద్వారా పర్యాటక ఆకర్షణ పెంచడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. పాండవుల గుట్ట పర్యటనకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయ నున్నట్లు తెలిపారు. ఇందులో గైడ్ సేవలు, ట్రెక్కింగ్, సాం స్కృతిక కార్యక్రమాలను కూడా జత చేసే అంశాలపై ప్రణా ళికలు తయారు చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరి రక్షణలో భాగంగా ఈ ప్రాంతం పరిసరాలు, ప్రకృతి సంప దను కాపాడటానికి పర్యాటకులు జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సందర్శించిన పర్యాటకులు గుర్తుగా తీసుకెళ్లడానికి స్మారక వస్తువులు, స్థానిక హస్తకళలు అందించే స్టోర్లు ఏర్పాటు చేస్తే స్థానిక ఆర్థిక వ్యవస్థకు దో హదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీఓ మంగిలాల్, డీఎస్పీ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'గ్రీన్‌వుడ్'లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఆదివారం సాయంత్రం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలుతోపాటు విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆడిపాడి అలరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి దడిగేలా శంకరయ్య బతుకమ్మ సంబరాలు ఆసక్తిగా తిలకించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటింది బతుకమ్మ పండుగ అన్నారు. బొడ్డెమ్మలతో మొదలైన బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల నుండి తొమ్మిది రోజులు తీరొక రకంగా పసుపు ముద్దను గౌరమ్మగా కొలిచే ఘనతకు నిదర్శనమని అన్నారు. తెలంగాణకే ప్రత్యేకమైన బతుకమ్మలను రాష్ట్రవ్యాప్తంగా ఆడపిల్లలు మహిళలు సంబరంగా ఆటపాటలతో కలిసిమెలిసి ఆడుతూ ప్రపంచానికి పరిచయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలంలోని శంకరం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డీపీఎల్ 9క్రీడల సందర్భంగా పవర్ ట్రాక్టర్ డీలర్ నరేష్ క్రీడాకారులకు ఆదివారం టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని, మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు ప్రత్యేక క్రీడాకారిగా గుర్తింపు తెచ్చుకోవాలని మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంభం మహేష్ రెడ్డి, రాకేష్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

- కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. మహాదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల మండలంలోని ముకునూర్ గొత్తికోయగూడెంను కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు, పలిమల ఎస్సై థామస్‌రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొత్తవారు ఎవరు వచ్చినా తమకు సమాచారం అందించాలని సూచించారు. మీ గూడెం నుండి ఎవరైనా సొంత గ్రామాలకు వెళ్లిపోయిన సమాచారం తెలియజేయాలని అన్నారు. మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలు జరుగుతున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం సమీప వెంచపల్లి, బూరుగూడెంలోని ఫెర్రీ పాయింట్లను తనిఖీ చేశారు. డీఎస్పీ వెంట ఎస్సై అశోక్, ఆర్ఎస్ఐ ఫిరోజ్, స్పెషల్ పార్టీ, సివిల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని వల్లెంకుంట, కొయ్యూర్ గ్రామాల్లో మహిళ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాలు అందరికీ చేరువలో ఉన్నందున, గ్రామాలలో ఉన్న మహిళలందరూ పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకులు ఎడ్ల పోసక్క, వేల్పుల కమల, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయుల శిల్ప సంపదను భావితరాలకు అందించాలి

- పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శాలిని లింగం

నవతెలంగాణ-గణపురం



కాకతీయులు నిర్మించిన కట్టడాలను భావితరాలకు అందించాలని, కోటగుళ్ల నిర్మాణం అద్భుతమని పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ శాలిని లింగం అన్నారు. ఆదివారం పరకాల సివిల్ కోర్టు ఉద్యోగులు సిబ్బందితో కలిసి ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారి కోటగుళ్లను సందర్శించినట్లు చెప్పారు. ఇక్కడ ఆలయ నిర్మాణం ఎంతో విశాలంగా ఉందన్నారు. కోటగుళ్ల ఆలయం రామప్పని పోలిన విధంగా ఉందని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తే భావితరాలకు కాకతీయుల కట్టడాలను అందించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జడ్జి శాలినిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె కోటగుళ్ళ గోశాల గోమాతలకు పండ్లు అందజేశారు.

కాళేశ్వరం ఆలయంను జిల్లా కలెక్టర్ దంపతుల సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు,రాజ గోపురం ముందు నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పార్వతి అమ్మవారి ఆలయంలో కలెక్టర్ దంపతులకు ఆల య సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ శేష వస్త్రాలు అందజేయగా అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

- రైతు సమస్యలపై చర్చ సాగేనా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం పీఏసీఎస్ అధ్యక్షుడు ఇప్ప మొండయ్య అధ్య క్షతన నిర్వహించునట్లు కార్యనిర్వహణ అధికారి సంతోష్ ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు కార్యాలయంలో నిర్వహించే ఈ స మావేశానికి పీఏసీఎస్ సభ్యులు,రైతులు సకాలంలో హాజరు కావాలని కోరారు. సొసైటీ ద్వారా రైతులకు అందాల్సిన సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, దీర్ఘకాలిక, స్వ ల్పకాలిక రుణాలు సకాలంలో అందుతున్నాయా? లేదా? అనే దానిపై చర్చ సాగేనా? తూతుమంత్రంగా సమావేశం ముగిసేనా అనే సందేహాలు సొసైటీలో సభ్యత్వం పొందిన రైతుల నుంచి వెలువడుతున్నాయి.



ఈ పంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కరువు

- పంచాయతీల అభివృద్ధిలో శ్రమ
- ఆపరేటర్ల కృషితో పంచాయతీలకు జాతీయస్థాయి అవార్డులు
- భద్రత కల్పించాలని వేడుకోలు...

నవతెలంగాణ-గణపురం

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఈ పంచాయతీ ఆపరేటర్లు అనునిత్యం కృషి చేస్తున్నారు. ఫలితంగా జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు సైతం అందుకున్నాయి. కానీ ఊడిగం చేసిన ఆపరేటర్లకు భద్రతలేకపోవడం గమనార్హం. గ్రామ పంచాయతీలకు సంబంధించిన జనన మరణ నమోదులు టాక్స్ వివరాలు, ఇంటి నిర్మాణ అనుమతులు, వత్తి వ్యాపార లైసెన్స్ వారి గ్రామ పంచాయతీకి సంబం ధించిన చెక్కులు జారీ. ఆన్లైన్ లావాదేవీలు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ఈ పంచాయతీ పోర్టల్‌లో గ్రామపంచాయతీ వివరాలు నమోదు. చేస్తారు. గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో గ్రామపంచాయతీ వివరములు నమోదు ఆడిట్ నెలవారి మాస నివేదికలు తయారు చేయడంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు 2015 నుంచి కృషి చేస్తున్నారు. అలాగే ఎన్నికల సమయంలో డేటా ఎంట్రీ, కరోనా వ్యాక్సిన్ సమయంలో ప్రత్యేక విధులు నిర్వహించారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పనిలో ఉన్నతాధికారుల ఆదేశాల అనుసారంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ పరంగా వారికి గుర్తింపు లేకుండా పోతోందని ఈ పంచాయతీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గణపురం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా ఇద్దరు ఈ పంచాయతీ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరు 17 గ్రామ పంచాయతీల వివరాలు ఆన్లైన్ చేయాల్సి ఉంటుంది. పని భారం పెరిగిందే తప్ప ఉద్యోగ భద్రతా లేదంటున్నారు. నెలకు ప్రభుత్వం 22 వేల రూపాయలు జీతం ఇచ్చినట్లే ఇస్తూ ఆ జీతాలు ఎప్పుడు



వస్తాయో ఎప్పుడో పోతాయో తెలియదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆరు నెలల తర్వాత జీతాలు పడ్డట్లు ఆపరేటర్లు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ పంచాయతీ ఆపరేటర్లను రెగ్యులరేషన్ చేయాలని కోరుతున్నారు.

జీతాలు సక్రమంగా రావడం లేదు



బీఆర్ఎస్ హయాంలో ఈ పంచాయతీ ఆపరేటర్లను నియమించారు. కానీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించలేదు. మాకు పని భారం పెరిగిందే తప్ప ఉద్యోగ భద్రత జీతాలు మాత్రం పెరగడం లేదు. వచ్చిన జీతం ఎప్పుడు పడుతుందో ఎవరికి తెలియదు. ప్రస్తుతం ఆరు నెలలవుతోంది. ప్రతి నెల నెలా జీతం వచ్చే విధంగా చూడాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

- ప్రశాంత్, ఈ పంచాయతీ ఆపరేటర్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
సోమవారం సెప్టెంబర్ 30, 2024 www.navatelangana.com

పీసీసీ అధ్యక్షులను కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా ఇరువురు నాయకులు జనగామలో జరుగు తున్న అభివద్ధి కార్య క్ర మాల గురించి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీసుకోవాల్సిన పలు విషయాల గురించి చర్చించారు. జనగామ నియోజకవర్గ పార్టీలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలను కూడా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ దష్టికి తీసుకువచ్చారు.



నేడు బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణ కేంద్రంలో స్థానిక ధర్మకంచ సంగరి ఇండ్ల సమీపంలో నేడు (సోమవారం) నిర్వహించే అమరజీవి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభను జయ ప్రదం చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ కోరారు. సంస్మరణ సభను జయ ప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పట్ట ణంలోని ధర్మకంచ, గుండ్ల గడ్డ, సంజయ్ నగర్ ప్రాంతా లలో సీపీఐ(ఎం) ధర్మ కంచశాఖ కార్యదర్శి బొట్ల శ్రావణ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ మతి పార్టీకి తీరని లోటన్నారు. కార్మిక, కర్షక రైతాంగ పోరాటాల్లో సుదీర్ఘకాలంలో ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఘనత బొట్ల శ్రీనివాస్ కు ఉందన్నారు. సంస్కరణ సభను జనగామ జిల్లాలోని ప్రజలు, కార్మికులు, మున్సిపల్ కార్మికులు, శ్రామికులు, ఆటో కార్మికులు, ఆర్టీసీ కార్మికులు, జనగామ పట్టణంలో ఉన్న ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, సీఐటీయూ పట్టణ నాయకులు కచ్చగల్ల వెంకటేష్, రాగల రాంనర్సయ్య, పాము శ్రీకాంత్, బండ సౌందర్య, బొట్ల ప్రవీణ్, కొమరమ్మ , శాడ ప్రవీణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



దసరా ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ విజయదశమి పండుగ నిర్వహణ సందర్భంగా అన్ని వర్గాల కుల పెద్దలు గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు కలసి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చిట్ల ఉపేందర్ రెడ్డి ని ఆదివారం ఎన్నిక చేశారు. ఈ సమా వేశంలో మాజీ సర్పంచ్ బర్ల అబ్బ సాయిలు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు కడకంచి ఆంజనేయులు, కురుమ సంఘం అధ్యక్షులు గొరిగే మల్లేశం, కమిటీ అధ్యక్షుడు చిట్ల ఉపేందర్ రెడ్డికి శాలువా వేసి సన్మానం చేశారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇమ్మడి గాల్ రెడ్డి, ఏళ్ల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింహులు, లక్ష్మణ్ తుడుం మధు అనిత, కేసిరెడ్డిపల్లి నూతన కార్యదర్శిగా బైరగోని బలరాములు పాల్గొన్నారు .



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నె గ్రామంలో వేముల సురేష్ అనారోగ్యంతో మృతి చెందగా కోడూరు శివ కుమార్‌గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.ఐదువేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్య క్రమంలో వేముల శ్రీనివాస్, కలకుంట్ల స్వామి, కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని షూటింగ్‌బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగంధర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్‌లు అన్నారు. ఆది వారం మండలంలోని చాగల్లు గ్రామంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగ పాణి, జిల్లా నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డితో కలిసి షూటింగ్ బాల్ జిల్లా స్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 3,4,5 మూడు రోజులపాటు సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ లో జరిగే 20వ రాష్ట్రస్థాయి బాలబాలికల షూటింగ్ బాల్ పోటీలకు బాలబాలికలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ అన్నెపు కుమార్, చందర్, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్

మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1995-96 ఏటా 7వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యా యులు శోభా రాణి, రాజయ్య, భిక్షపతి, రవీందర్ లను శాలు వాతో సత్కరించారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయుల చొరవతో తాము ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయిలో ఉన్నామని, ఒకరి అనుభూతులు, అనుభవాలు పంచుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల మధు సూదన్, మినుకూరి ఎలేందర్ రెడ్డి, కాసాని పెద్దులు, బత్తిని మంజుల, రేణుక, హేమలత, శంకర్, పాల్గొన్నారు.



ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి

టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్

నవతెలంగాణ-పాలకుర్తి

నూతన జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేయదలచిన మార్పులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం మాట్లాడుతూ ఇప్పటివరకు అమలవుతున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విధానాన్ని సమూలంగా మార్చే క్రమంలో ఎదురవుతున్న అన్ని రకాల సమస్యలను అన్ని కోణాల్లో ఆలోచించాలని సూచించారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలకు విలువనివ్వాలని, చేయదలచిన మార్పుల వల్ల కార్పొరేట్ విద్య వ్యాపారుల హస్తాల్లో చిక్కిన ఇంటర్ విద్యకు తోడు తొమ్మిది, పది తరగతులు కూడా చేరే ప్రమాదం ఉందన్నారు. విద్యను సామాన్యులకు దూరం చేయడమే అవుతుందని. ఎన్నికల సమయంలో విద్యా రంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో భాగంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏలను బిల్లులను విడుదల చేయాలని. కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

పీసీసీ అధ్యక్షులను కలిసిన రాపోలు రామ్మూర్తి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు రాబోలు రామ్మూర్తి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. డీసీసీ అధ్యక్ష పదవి ఇటు కొమ్మూరి కి కాకుండా ఇంకో వర్గానికి కాకుండా ప్రస్తుత పరిస్థితులను చక్కబట్టే విధంగా తటస్థంగా ఉండి పార్టీని బలోపేతం చేయడానికి కషి చేసే తను లాంటి వ్యక్తులకు అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో కూడా ఈ ప్రతిపాదన వచ్చిన సమయంలో ప్రతాప్ రెడ్డికి గెలుపు అవకాశాలు ఉన్నాయని ఈసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలు చేసిన సూచన మేరకు తనకు అవకాశం దక్కలేదన్నారు. బీసీల్లో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తన పట్ల కాంగ్రెస్ కార్యకర్తల్లో సానుకూలత ఉందని పీసీసీ అధ్యక్షులకు వివరించారు.



తెలంగాణ తొలి బహుజన వీరుడు పాపన్నగౌడ్

- సర్వాయి పోరాట చరిత్ర తెలంగాణకే గర్వకారణం
- గౌడన్నలకు అండగా కాటమ్మయ్య రక్షా కిట్స్ పంపిణీ
- బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ
- బీసీల కుల గణనం అయ్యాకే స్థానిక ఎన్నికలు

మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-లింగాలఘణపురం

తెలంగాణ తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఐక్యతతో పోరాడితే సాధించలేనిది ఏది లేదని నిరూపించిన అతి సామాన్యుడు సర్వాయి పాపన్న, సర్వాయి పాపన్న పోరాట చరిత్ర తెలంగాణకే గర్వకారణమని, గౌడన్నలకు అండగా కాటమ్మయ్య రక్షా కిట్స్ పంపిణీ, బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీయేనని, బీసీల కుల గణనం అయ్యాకే స్థానిక ఎన్నికలు ఉంటాయని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కడియం కావ్యలు అన్నారు. .ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర బీసీ, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం బీసీ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్స్‌ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. దసరా లోపు గౌడ కులస్తులకు ఎక్స్‌గ్రేషియా బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మన హక్కుల కోసం, సమస్యల కోసం ఎల్లప్పుడూ కషి చేస్తానని తెలిపారు. మనకి తెలియకుండానే మన పూర్వీకుల పోరాట స్ఫూర్తి మనకు వస్తుందని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటాలను ఆనాడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా చేసారని తెలిపారు. ఈనాడు గౌడ కులుస్తులు చైతన్యమయ్యి... పాపన్నను మార్గదర్శకంగా తీసుకుంటున్నారని అన్నారు. ఏ ఒక్క గౌడ కులస్తులు తాటి చెట్టు మీద నుండి పడకుండా.. వారి రక్షణ కోసం



ప్రభుత్వం ఆలోచించి కాటమయ్య రక్షా కిట్స్ ని రూపొందించిందని వివరించారు. నిట్ వారు వారు పరిశోధన లు జరిపి కాటమయ్య రక్షా కిట్స్ ని తయారు చేశారని, 2 సంవత్సరాలల్లో రాష్ట్రం లోని ప్రతీ ఒక్క గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్స్ అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కిట్స్ వాడకం గురించి శిక్షణ తీసుకోని దీనిని ఎలా వాడాలో అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కుల గణన జరిగిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని అనేక కార్పొరేషన్‌లను ఏర్పాటుచామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ద్వారా మరుగున పడుతున్న కుల వత్తులకు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక శిక్షణ ఇచ్చి జీవన ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. కుల వృత్తిని అనుసరిస్తూనే మన బిడ్డలకు విద్యను కూడా అందించాలని, బిడ్డల చదువు విషయంలో ఏ తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్వాయి పాపన్న అని, అతి సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీత కార్మికుడిగా కొనసాగిన తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు పాపన్న అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కీర్తించారు. చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ, సర్దార్ సర్వాయి పాపన్న లాంటి వీరుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరుపుకుంటూ స్మరించుకుంటున్నామని తెలిపారు. బీసీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలో బీసీలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో మనందరం ముందడుగు వేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పాపన్నను చరిత్రకారులు చిన్న చూపు చూశారని, భూస్వాములకు వ్యతిరేకంగా అయన చేసిన దండయాత్రల గురించి ఎవరు గొప్ప గా చెప్పలేదని తెలిపారు. పాపన్న ఖిలా షాపూర్ లో పుట్టారని, పాపన్న కట్టిన కోట అక్కడ ఉన్నందున దానికి ఖిలా షాపూర్ అని పేరు వచ్చిందని తెలిపారు. చిన్నతనంలోనే బానిస, బీద బతుకులు ఎన్ని రోజులు అని ప్రశ్నించి ఇంట్లో నుండి వెళ్ళిపోయి సైన్యాన్ని తయారు చేసి భూస్వాముల ఘడిల మీద దండయాత్ర చేసిన చరిత్ర పాపన్నదని కొనియాడారు. జనగాం జిల్లా పోరాటాల గడ్డ... జనగామ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని వెల్లడించారు. ఈ మట్టి లోనే తిరుగుబాటు చేసే, ప్రశ్నించే తత్వం ఉందని ఈ జిల్లాలో పుట్టడం మన అదష్టమన్నారు. లింగాల ఘనపూర్ మండలానికి సంవత్సరానికి రెండు చొప్పున 6కమ్యూనిటీ హాల్ లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ కులస్తులు ఎవరైనా చెట్టు మీద నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోతే నెలలోపు ఎక్స్‌గ్రేషియా వచ్చేలా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, జిల్లా నాయకులు పొరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అనిల్, గౌడ సంఘం నాయకులు ఆంజనేయులు, ఉపేందర్, సిద్దులు, బోయిని రాజు, శిరీష ఎడ్ల రాజు, జంపెయ్య వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గౌడ కులస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సీపీఐ(ఎం)

- పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సీపీఐ(ఎం) పార్టీయేనని, పార్టీ బలోపేతం కోసం కార్య కర్తలు అంకిత భావంతో పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ 4వ గ్రామ శాఖా మహాసభల సందర్భంగా అహల్య



జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన శాఖ మహాసభ కు ఇమ్మడి బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా ఇర్రి అహల్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేసే సీపీఐ(ఎం) పార్టీని కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసే పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల ప్రజల హక్కులను హరించి వేస్తుందని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయిందని, ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పేదల పొట్టగొట్టే విధంగా ఉన్నాయన్నారు. దేశంలో మహిళలపై రోజురోజుకు విపరీతమైన లైంగిక దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో సీపీఐ(ఎం) పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అందుకు సీపీఐ(ఎం)పార్టీని ప్రజలు ఆదరించాల్సిందిగా కోరారు.

సీతారాం ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమలను ఉధృతం చేస్తాం

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోడ నరేందర్

నవతెలంగాణ-జనగామ

అమరుడు ప్రజాపక్ష నేత సీతారాం ఏచూరి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ అన్నారు. జనగామ మండలం యర్రగొల్లపహాడ్ గ్రామ సీపీఐ(ఎం) 20వ శాఖ మహాసభ భైరగోని మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా మైలారం వెంకటయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్, పొత్కానూరి ఉపేందర్‌లు పాల్గొని మాట్లాడుతూ దేశం లో బీజేపీ ప్రభుత్వం పాలనా ప్రజలకి శాపంగా మారిందని విమర్శించారు. విద్య, వైద్యం పేద ప్రజలకి అందకుండా పోతుందన్నారు.



నిరుద్యోగం రోజు రోజు కి పెరిగి పోతుందన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ ఉన్న ఉద్యోగాలని తీసేసే కుట్ర చేస్తున్నాడని ఎండ కట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు కార్పొరేట్లకి కట్టబెట్టే పనిలో ప్రధాని మోదీ ఉన్నారన్నారు. బొగ్గు గనులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వేలు మొత్తం ఆదాని, అంబానిలకు కట్టపెడుతున్నారని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే సంపద మొత్తం పెట్టుబడి దారులకు పోతున్నాయాని మండిపడ్డారు. దేశ ప్రజలను మతాలపేరుతో విడగొట్టే పని పెట్టుకొని పాలనా సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8నెలలు అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. హామీల అమలుకు ఉద్యమలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. దేశం లో నరేంద్రమోడీ ప్రజావేతిరేక విధానాలని తిప్పికొట్టే దానికోసం రాబోయే రోజుల్లో కామ్రేడ్ సీతారాం ఏచూరి ఉద్యమ స్ఫూర్తి తో మోడీ ప్రభుతం మెడలు వంచి ప్రజా ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి ఆజ్మీరా సురేష్, నాయకులు తేజవత్ వసంత్రం, వొద్య సిధయ్య, పుట్టపాక రాజశేఖర్, సిధాన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా

నవతెలంగాణ-జనగామ

ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రయా సంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుమా పాల్గొని మాట్లాడుతూ జన గామ జిల్లా కేంద్రంలో ఉన్న పలు డిగ్రీ కళాశాలలు విద్యార్థుల నుండి అడ్మిషన్, పరీక్ష ఫీజుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కాకతీయ యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఏ ఒక్క డిగ్రీ



కళాశాలలో సరైన వసతులు లేవని మండిపడ్డారు. విద్యార్థులకు టాయిలెట్స్, తరగతి గదులు సరిగ్గా లేవన్నారు. కళాశాలలలో కనీస మౌళిక సదుపాయాలు కరువయ్యాయని మండి పడ్డారు. విద్యార్థులకు చదువుకోవడానికి లైబ్రెరీ కూడా లేకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. కాలేజ్ డేవలప్‌మెంట్ కౌన్సిల్ బందం ప్రతి సంవత్సరం కళాశాలలో పర్యటన చేసి సరైన వసతులు లేకుండా నిబంధనల ప్రకారం విరుద్ధంగా నడుస్తే చర్యలు తీసుకోవాలన్నారు. కాని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమన్యాలతో యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. బిల్డింగ్ లో ఉన్న అగ్నిమాపక పరికరాలు సరిగ్గా లేదని, అగ్నిమాపక శాఖ తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే కాకతీయ యూనివర్సిటీ అధికారులు మొద్దు నిద్ర లేచి తనిఖీలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థులను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యాకాన్నా రాథోడ్ , అనూష, ఆర్య , మురళీకష్ణ పాల్గొన్నారు.

సీనియర్ల పేరిట కాంగ్రెస్ పార్టీకి ద్రోహం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సీనియర్ల పేరుతో కొంతమంది కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్నారని ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిని గుమస్తా అని విమర్శించడం ఏవిధంగా సబబని ప్రశ్నించారు. ఇష్టం లేకపోతే పార్టీ నుండి వెళ్లిపోవచ్చన్నారు. కంచె రాములు అనే వ్యక్తి గతంలో మున్సిపల్ ఎన్నికల్లో



స్వతంత్ర్య అభ్యర్థిగా గెలిస్తే కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవి ఇచ్చిందని చెప్పారు. నేర చరిత్ర కలిగిన కంచె రాములుపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు ఎన్ని ఉన్నాయో అందరికీ తెలిసిందేనన్నారు. అనేక దోపిడీలు, హత్య కేసులు అయన మీద ఉండడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం జనగామకు రాకుండా నగర బహిష్కరణ చేసిన విషయం మర్చిపోయావా అని ఎద్దేవా చేశారు. రాజకీయ భిక్ష పెట్టిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను, ఆయన కోడలు పొన్నాల వైశాలిని సుధాకర్ ఎలా అవమాన పరిచాడో ఎవరు మర్చిపోలేదన్నారు. వేమళ్ల సత్యనారాయణ రెడ్డి ఇంట్లో ఇద్దరూ కౌన్సిలర్లుగా నిలబడితే వారి ఓటమికి నువ్వు కారణం కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి ఎవరు ఇన్‌ఛార్జ్‌గా కాని జిల్లా పార్టీ అధ్యక్షులుగా కాని వస్తే మీకు వ్యక్తిగతంగా డబ్బులు ముట్ట చెప్పకపోతే వారితో గొడవపడేది నిజం కాదా అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, ఎంపీటీసీ మెరుగు బాలరాజుగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మల్లారం రాజుగౌడ్ పాల్గొన్నారు.

పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-తరిగొప్పుల

పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల పక్షాన గొంతుక వినిపించింది సీపీఐ(ఎం) పార్టీ మాత్రమేనని కాబట్టి కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం సైనికుల్లాగా పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పోతారం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను రాపర్తి రాజు ఆది వారం ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మహాసభ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నారోజు రామచంద్రం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన కార్మికులు, కర్షకుల తరపున ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం నికరంగా పోరాడేది సీపీఐ(ఎం) పార్టీ మాత్రమేనన్నారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని పూర్తిస్థాయిలో బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రజల మధ్య వైశ్యామ్యాలను రెచ్చగొట్టి ప్రజల ఆస్తుల కోసం పోరాటాలు నిర్వహించకుండా ఉండడానికి కుట్రకు తెరలేపిందని విమర్శించారు. దేశానికి ఎర్రజెండా మాత్రమే దిక్సూచి అని అన్నారు. దేశంలో నిరుద్యోగం, ఆకలి చావులు పెరుగుతున్నాయని, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు తీవ్రంగా జరుగుతున్నాయని, రైతు వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాలకు రావాల్సిన నిధులను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా చందు నాయక్, నాయకులు సుంకు రాజు , ఎండబట్ల కుమారస్వామి, కనకయ్య శ్రీను, సోమరాజు, బాలరాజు, సాయిలు, బాలయ్య, జగన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



బిజెపి విధానాలపై నిరంతరం పోరాటం చేసేది సీపీఐ(ఎం)

- పార్టీ బలోపేతం కోసం అంకిత భావంతో పనిచేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్ గడ్

దేశంలో కేంద్ర ప్రభుత్వం బిజెపి విధానాలపై నిరంతరం పోరాటం చేస్తుంది భారత కమ్యూనిస్టు పార్టీయేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) గ్రామ మహాసభ ఎర్ర రవి అధ్యక్షతన గ్రామ మహాసభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వక్త మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూ నిస్టు పార్టీ బలోపేతం జరగా లన్నారు. అందుకోసం పార్టీ కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కార్మికులు వారు పని చేస్తున్న కంపెనీలలో ఉద్యోగ భద్రత లేక కనీస వేతనం అమలు గాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించకపోగా మధ్య దళారి వ్యవస్థతో మోసపోతున్నారన్నారు. గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ కాలంలో మానవ హక్కులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని కవులు, కళాకారులపై నిర్బంధం పెరిగాయన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పార్టీ నికరంగా నిలిచి పోరాటం చేస్తుందన్నారు. ఈదేశంలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలంటే కమ్యూనిస్టులు బలపడాలన్నారు. నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి మునుముందు రానున్న కాలంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కషి చేయాలన్నారు. మహాసభ అధ్యక్షునిగా ఎర్ర రవి, నీరటి కొమురయ్యను, గామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యాతం సమ్మయ్య, నంచర్ల సోమన్న, సముద్రాల కొమురయ్య, ఎర్ర నాగమ్మ, యాతం ఎలేంద్ర, నీరటి నాగమ్మ, రాపర్తి ఊర్మిళ పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమమే 'టీయూడబ్ల్యూజే ధ్యేయం
జిల్లా నాయకులు వెంకటరమణ, శ్రీనివాస్ గౌడ్
మండలంలో సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-పెద్దవంగర:
జాతీయ స్థాయిలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) పనిచేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా కోశాధికారి బిజ్జల వెంకటరమణ, జిల్లా ఈసీ మెంబర్ గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ రంగు లక్ష్మణ్ గౌడ్ తో కలిసి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగి ఉన్న తమ సంఘం నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం, మీడియా స్వేచ్ఛ, పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. ఈసంఘంతోనే తమకు న్యాయం జరుగుతుందనే బలమైన నమ్మకం జర్నలిస్టుల్లో ఉందన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల సాధన కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. త్వరలోనే మండల కమిటీని ఏర్పాటు చేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సుంకరి ఓంకార్, జాటోత్ దామోదర్, జాటోత్ సుధాకర్, బాలాజీ, రాజు, సదానందం, వేణు, రామ్మూర్తి, మల్లేష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గోడలపై గాంధీ సూక్తులు.. నేలపై చెత్తాచెదారం..!
అపరిశుభ్రంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణం





నవతెలంగాణ-మరిపెడ
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పరిషత్ కార్యాలయం ఆవరణం అపరిశుభ్రతకు కేంద్రంగా మారింది. ప్రైవేటు వ్యక్తుల అరాచకాలతో కార్యాలయ ఆవరణ కొనసాగుతుంది. చెత్తాచెదారంతో నిండిపోయివుంది. రోజువారి కార్యక్రమాలలో భాగంగా రోజు వివిధ కార్యాలయాలకు వచ్చే అధికారులు వెళుతున్నారు కాని గాంధీ బొమ్మతో గోడపై వేసిన గాంధీ సూక్తులకు పట్టించుకోకుండా, వాటికి విలువ లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు వివరిస్తున్నారు. ఈనేపథ్యంలో పచ్చదనం-పరిశుభ్రత స్వచ్ఛ భారత్ పేరుతో రూ.లక్షల ఖర్చుపెట్టి ప్రకటనలు గుప్పించిన ప్రభుత్వాలు ఆ ప్రకటనలు ప్రచారానికి పరిమితమయినట్లు కనిపిస్తున్నాయి, గోడపై చేసిన గాంధీ ప్రకటన దగ్గరే ఓ వ్యాపారి చెత్త బోసి నాకేంటి సిగ్గు అనే విధంగా వ్యవహరించిన తీరు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది, చెత్తాచెదారంతో కార్యాలయాన్ని నింపేస్తున్నారు. అంతటితో ఆగకుండా కూరగాయల ఇతర వ్యాపారాలకు ఉపయోగించే తోపుడుబండ్లను ఎంపీడీవో కార్యాలయం నిలయంగా మార్చుకున్నారు. అంతేగాక వందలాది ప్రైవేటు వాహనాలు కార్యాలయంలో నెలకొల్పి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అధికారులకు ఆటంకంగా మారుతున్నాయని పలువురు ఉద్యోగులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. మలవిసర్జన బహిరంగ ప్రదేశాలలో చేయకూడదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేసినా నేడు ప్రభుత్వ కార్యాలయాన్ని మలవిసర్జన కేంద్రంగా వాడుకుంటున్న వైనం మరిపెడలో నెలకొంది. మహిళా సంక్షేమం కోసం పాటుపడుతున్నామని చెప్తున్నా ప్రభుత్వాలు ప్రజలకు పబ్లిక్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయకపోవడం శోచనీయం.

ఉద్యమకారుల మండల అడహక్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఇనుగుర్తి
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం ఉద్యమం చేసిన ఉద్యమ కారులందరూ మండల కేంద్రంలోని వద్ది నారా యణ పార్క్ ఆవరణంలో సమా వేశమయ్యారు. మండల ఉద్యమ కారుల ఫోరం అడహాక్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గండు నాగన్న, ప్రధాన కార్యదర్శిగా కందాల రంగన్న, కోశాధికారిగా కూటికంటి మధు, ఉపాధ్యక్షులుగా మామిడి శోభన్, లింగాల నర్సయ్య, గుండ్రపెల్లి శ్రీనివాస్, గుజ్జునూరి వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా కాల్వాని ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా దీకొండ వెంకన్న, సట్ల భిక్షపతి, సభ్యులుగా చాగంటి జంపయ్య, పప్పుల శ్రీశైలం, బైస ఉపేందర్, దేవులపల్లి మల్లయ్య, సింగంశెట్టి యాకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో టెలిఫోన్ టవర్ ఎక్కి ప్రాణ త్యాగానికి సిద్ధపడిన లింగాల శ్రీనివాస్‌ను ఉద్యమ కారులందరు శాలువాతో సత్కరించారు.

కొమురయ్య జీవితం.. వాలీబాల్‌కే అంకితం..
పూర్వ వాలీబాల్ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం..
ఇనుగుర్తిలో మినీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుకు కృషి చేస్తాను.
మాజీ భారత వాలీబాల్ జట్టు కెప్టెన్ కన్నా వెంకటనారాయణ



నవతెలంగాణ-ఇనుగుర్తి
మండల కేంద్రంలో ఆదివారం వాలీబాల్ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం ఇనుగుర్తి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ వాలీబాల్ జట్టు మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా వాలి బాలే తన జీవితంగా, ఊపిరిగా భావించి, ఎంతోమంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసిన అపర ద్రోణాచార్యులు కందునూరి కొమురయ్య చిత్రపటానికి 1950 నుండి నేటి వరకు వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కన్నా వెంకటనారాయణ, కందునూరి నాగయ్య(ఎసీపీ)లు మాట్లాడుతూ ఇనుగుర్తి గ్రామాన్ని కేరాఫ్ వాలీబాల్ ఇనుగుర్తి గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత దివంగత కందునూరి కొమురయ్య సార్ అని కొనియాడారు. అరకొర సౌకర్యాలు, నిధుల కొరత, ప్రాక్టీస్‌కు అయ్యే కనీస మైదానాలు లేని ఆ రోజుల్లో వాలీబాల్ లో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దారన్నారు. వాలిబాల్ తన జీవితంగా, ఊపిరిగా భావించి 1950 లో 50 మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను దేశానికి అందించిన అభినవ ద్రోణాచార్యుడు వాలీబాల్ కందునూరి కొమురయ్య అన్నారు. తమ స్ఫూర్తితోనే ఇంతటి పదోన్నతులో కొనసాగుతున్నామనిన్నారు. ఆయనకు ఉన్న ఆస్తి, కుటుంబమంతా కూడా వాలీబాల్ క్రీడకే అంకితం చేశారన్నారు. అంతటి మహోన్నతుడు తమ మధ్యలో లేడని భావోద్వేగానికి లోనయ్యారు. కందునూరి కొమురయ్య పేరిట గ్రామంలో ఇండోర్ మినీ స్టేడియంలో ప్రభుత్వం ద్వారా నిర్మించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వాలీబాల్ క్రీడతో 1950 నుండి నేటి వరకు క్రీడారంగంలో కోచ్‌లుగా, ఇతర ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారంతా కలసి వచ్చి ఆత్మీయ పలకరింపులతో సరదాగా గడిపారు. ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. పాఠశాలలో ఇతర జిల్లా, రాష్ట్రం, దేశాలలో ఆడినటువంటి పోటీలలో సంతోషాలను, బాధలను పంచుకున్నారు. అనంతరం ఇనుగుర్తి వాలీబాల్ కోచ్ సట్ల భిక్షం (వాలీబాల్) క్రీడాకారులు అంతా శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కన్న సాంబయ్య, కందునూరి వెంకన్న, నాగయ్య వద్దిరాజు పెద్దవెంకన్న, ఎస్ఎం హుస్సేన్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ కొమ్ము రాజేందర్, బొబ్బిలి వెంకన్న, శీలం రాజిరెడ్డి, ఒద్దిరాజు వినయ్ భాస్కర్, పరుపాటి రాజేందర్ రెడ్డి, మైబురెడ్డి, కుమారస్వామి, ఓరుగంటి మురళి, యాకయ్య ఇతిహాస్, ఒద్దిరాజు గీత, లత, భాగ్యమ్మ, సుధారాణి, ఉమా, కోచ్‌లు, తాజా మాజీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

రైతులందరికీ అండగా ఉంటా.. అధైర్య పడకండి..
ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్
మహబూబాబాద్ పట్టణంలో బాబు నాయక్ తండా ఆవరణలో ఉన్నటువంటి రైతుల భూములను అన్యాయంగా ప్రభుత్వం జప్తు చేస్తుందని తండా వాసుల ఆవేదన చెందుతున్నారని, వారికీ నాయ్యం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం ఆయన తండాలో పర్యటించి భూములను పరిశీలించారు. రైతుల భూములను ప్రభుత్వం లాక్కోకుండా తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అనంతరం ఎస్పీతో మాట్లాడి రైతుల జోలికి పోవద్దని కోరారు. రైతులకు న్యాయం జరిగేలా చూ డాలని సూచించారు. రైతులతో పోలీసు రెవెన్యూ అధికారులు ఘర్షణ పడవద్దని సూచించారు. రైతులు ఎవరు క్షణి కావేశాలకు గురి కావద్దని కోరారు. రైతులు న్యాయపరంగా ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు తండావాసులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయం..



మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల:
కార్పొరేట్ శక్తుల సంపద దోపిడీని అడ్డు కుంటూ, సమసమాజం స్థాపనకు అహర్నిశలు పోరాటం చేస్తున్న కమ్యూనిజమే దేశాభివృద్ధికి సరైన ప్రత్యామ్నాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో కాగితం వెంకటినగర్, అక్కి సైదులు ప్రాంగణంలో కందునూరి ఈశ్వర్ లింగం అధ్యక్షతన ఆదివారం జరిగిన సీపీఐ(ఎం) పార్టీ పురుషుల, మహిళ శాఖల మహాసభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడారు. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కమ్యూనిజమే సరైన ప్రత్యామ్నాయమని మహనీయులు కారల్ మార్క్స్ చెప్పిన మాట అక్షరాల శ్రీలంక ప్రజలు ఇటీవల ఇచ్చిన తీర్పు ఉదాహరణ అని చెప్పారు. గత కొంత కాలంగా ఆర్థిక సంక్షోభంతో విలవిలలాడుతున్న శ్రీలంకలో ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. ఎన్నో శతాబ్దాల పోరాట చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ కార్మికులు, కర్షకులకు అండగా నిలుస్తుందని చెప్పారు. అణగారిన వర్గాల సమస్యలపై, పాలక వర్గాలు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పార్టీ శ్రేణులు నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని చెప్పారు. ముందుగా పార్టీ జెండాను సినియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి, బుద్దాదేవ్ భట్టాచార్యల చిత్ర పటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీనియర్ నాయకురాలు కె.అనంతలక్ష్మిని శాలువతో ఘనంగా సత్కరించారు. అట్టహాసంగా ప్రారంభమైన ఈమహాసభలో నాయకులు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కందునూరి కవితా, భూక్య హరి, మండల నాయకులు వీపీ వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, మౌనిక, ఎల్లయ్య, శాఖ కార్యదర్శులు అలవాల రామకృష్ణ, తాళ్లపల్లి రమా, సభ్యులు ఎస్‌కేబాజీ, జి.వీరభద్రం, శంకర్, కె.ఎల్లయ్య, లక్ష్మీ సుజాత, నాగమణి,కె.మహేశ్వరావు, నాగేశ్వరరావు, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనే లక్ష్యంగా కమ్యూనిస్టుల పోరాటాలు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న



నవతెలంగాణ-ఇనుగుర్తి
సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడమే కమ్యూనిస్టులు లక్ష్యంగా పోరాడాలని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణిగంటి రాజన్న కోరారు. ఆదివారం రోజున ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇనుగుర్తి సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ గంజి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది మొదలుకొని నేటి వరకు దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల జీవన పరిస్థితుల్లో, స్థితిగతుల్లో ఎలాంటి మౌళిమార్పులు జరగకపోవడం అత్యంత విచార కరమన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు అత్యంత ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. దీంతో నిరుద్యోగం పెరిగి అసమానతలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రధానంగా పోడు భూములకు హక్కుపత్రాలు ఇచ్చి నిరుపేద గిరిజన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, భూమిని లేని పేదలందరికీ రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. కార్మిక వర్గం ఐక్యతతో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇనుగుర్తి మండల కేంద్రంగా ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇనుగుర్తి మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ తప్పా, మిగతా ప్రభుత్వ కార్యాలయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మిగతా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. అఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. అనంతరం ఇనుగుర్తి శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా ఆవుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంజి సంజీవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు మార్తి నేని పాపారావు, రైతుసంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్‌రెడ్డి , సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి, నెల్లికుదురు మండలం సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తిలక్ గౌడ్, మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, కవటి నరసయ్య, అల్బుగొండ సావిత్ర, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, శాఖ సభ్యులు ఆవుల ఉప్పలయ్య, మల్లెపాక యాకయ్య, జన్నయ్య, బూర సాయిలు, పేశెట్టి ఉప్పలయ్య, ఆరేపల్లి రాజు, బూర రాజు, గుజ్జునూరి ఎల్లయ్య, ఎండీ.మహమూద్, గొల్లపల్లి ఎల్లమ్మ, పత్తిపాక సులోచన ఇతర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి



సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం:
ఐకెపి వివోఏల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఐకేపీ వివోఏల మండల స్థాయి సమావేశం ఆకుల వసంత అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఐకేపీ వివోఏలకు గత మూడు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మూడు నెలల బకాయిల చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన కార్మికుల పని భారం మారలేదని, వివోఏలు 60 రకాల పనులు చేస్తున్నారని, కొత్త కొత్త యాప్‌లతో, లింకేజీలతో నానా ఇబ్బందులు పడుతున్నారని, వారి పై టార్గెట్స్, వీపీఆర్‌పీ, గేదెలు, కోళ్ల పేరిట టార్గెట్స్ తో వివోఏలను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి పని ఒత్తిడీ, టార్గెట్స్ తగ్గించాలని, పెండింగ్ వేతనాలను చెల్లించాలన్నారు. అక్టోబర్ 3న కలెక్టరేట్ ముట్టడి(ధర్నా)ను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కృష్ణకుమారి, శ్రీను, మంజుల, సునీత, జీవిత, పూలంబాయి, పద్మ, సువాసిని, లలిత, అశ్విని, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులు కుంటలకు తక్షణమే మరమ్మత్తులు చేయాలి
ముదిరాజ్‌లకు నష్ట పరిహారం అందించాలి
మెపా రాష్ట్ర కమిటీ క్షేత్ర స్థాయి పరిశీలన
మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



నవతెలంగాణ-నెల్లికుదురు
ఇటీవల కురిసిన వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలో దాదాపు 52 చెరువు కట్టలు తెగి ముదిరాజ్ మత్స్యకారులకు సుమారుగా రూ.40 కోట్లు నష్టం జరిగిందని, జిల్లా అధికారులు తక్షణమే చెరువుకట్టలకు మర్మత్తులు చేపట్టి ముదిరాజ్‌లకు జరిగిన నష్టపరిహారాన్ని అందించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. మండలంలోని రాజుల కొత్తపల్లి, రావిరాల, ఆలేరు, గ్రామాలను మెపా ఆధ్వర్యంలో ముదిరాజ్‌లు నష్టపోయిన గ్రామాలను సందర్శించి పరిశీలన చేసే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం మెపా రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్, ముదిరాజ్ అధ్యక్షతన నెల్లికుదురు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు తెగిపోయి అందులో ఉన్నటువంటి చేప పిల్లలన్ని కొట్టుకుపోయి ముదిరాజ్‌లకు వచ్చేటువంటి ఆదాయాన్ని నష్టపోయారన్నారు. కనీసం కుంటలు చెరువులు తెగి నెలరోజులు దాటినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మరమ్మత్తులు చేయకపోవడం బాధాకరమన్నారు. చెరువులలో నీరు ఉండి ఉంటే ముదిరాజ్‌లకు జీవనాధారమైన చేప పిల్లలు పెంచుకునే అవకాశం ఉండేదని నేడు అవకాశం లేకపోవడం వల్ల ముదిరాజ్‌లు ఎంతో నష్టపోయారన్నారు. ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముదిరాజ్‌లకు తగిన న్యాయం చేయకుంటే త్వరలో జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో నిరాహారదీక్ష చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారుగా 1,50,000మంది మత్స్యకారులు జీవనాధారమైన చెరువులపై ఆధారపడి జీవిస్తున్నారని, చేప పిల్లలను అప్పులు తెచ్చి పోసుకోవడం జరిగిందని, ఇప్పుడు జీవనాధారం లేక అప్పుల పాలు కూడా అయి జీవితం ఆగమ్యగోచరంగా ఉందని, తక్షణమే స్పందించి వారికి ఆర్థికసాయాన్ని అందించాలని కోరారు. చేపపిల్లలకు బదులుగా నగదు బదులు ఇచ్చి ముదిరాజ్‌లను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, తోట రమేష్, తోట సురేష్, శ్యామ్, దుండి అశోక్, జెట్టి యాకయ్య, బత్తిని మల్లయ్య, తోట నరసయ్య యాకయ్య వెంకన్న, యాదగిరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో మోడల్ స్కూల్ విద్యార్థినులు..

నవతెలంగాణ -మరిపెడ
పురిమళ్ళ ఫౌండేషన్ అక్షరాల తోవ ఖమ్మం వారి ఆధ్వర్యంలో పురిమళ్ళ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన పుస్తక సమీక్షల పోటీలలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థినులు నందిగామ స్వరూప, జి.లక్ష్మీ నందినిలు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరచినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వారికి అరుదైన గౌరవం దక్కింది.ప్రతిభా పురస్కారాలను విద్యార్థినులకు ఆదివారం ఖమ్మం లోని మంచికంటి భవన్ సీపీఐ(ఎం) భవన్ లో నిర్వాహకులకు అందజేశారు .సాహిత్యం పై మక్కువతో తెలుగు ఉపాధ్యాయులు నాగమోహన్ యెలిశాల గారి ప్రోత్సాహంతో....పెన్ కౌంటర్, చైతన్య దీపాలు పుస్తకాల పై విద్యార్థినులు రాసిన సమీక్షలు పోటీలో ఉత్తమ స్థానంలో నిలిచి సమీక్షల సమాహారం పుస్తక సంకలనంలో చోటు దక్కించుకున్నాయి. విద్యార్థినులను పోటీ నిర్వాహకులు, మరిపెడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ రుఖ్సాన్, ఉపాధ్యాయ బందం అభినందించారు.

బాలల హక్కుల పరిరక్షణ ఫోరం జిల్లా ఇన్‌ఛార్జ్‌గా కుమారస్వామి నియామకం



నవతెలంగాణ-తొర్రూర్
బాలల హక్కుల పరిరక్షణ ఫోరమ్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దొనికెన కుమారస్వామి నియమి తులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు అం దించారు. బడి బయట బాలలను పాఠశాలల్లో చేర్పించడం, వారి హక్కులను కాపాడడం కోసం బాలల హక్కుల పరిరక్షణ ఫోరం పనిచేస్తోంది. ఈసందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలను నిరోధించడం, బాలలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం
ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి

నవతెలంగాణ-తొర్రూరు
తొర్రూరు ఆర్టీసీ డిపో పరిధిలో సోమవారం(నేడు) సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్ లోని మౌళిక సదుపాయాల గురించి సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేయాలని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీయొక్క విలువైన సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ప్రజలు 9959226053 ఈమొబైల్ నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను తెలుపాలన్నారు.

అస్తవ్యస్తంగా రోడ్డు విస్తరణ పనులు
భగీరథ పైపులు పగిలి తాగునీటికి కటకట
అధికారుల పర్యవేక్షణ లోపం.. ప్రజలకు శాపంగా మారింది
సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-తొర్రూరు
తొర్రూరు పట్టణ కేంద్రంలో పాల కేంద్రం నుండి కూరగాయల మార్కెట్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అస్తవ్యస్తంగా మారాయని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇష్టార్జిత పనులు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివారం పట్టణంలో సైడ్ కాలువ నిర్మాణం కోసం చేపట్టిన తవ్వకాల్లో మిషన్ భగీరథ పైపులు, నల్లాలు పగిలిపోయి తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆరోపించారు. పనులు జరిగే చోట సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన కాంట్రాక్టర్ సిబ్బంది ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు చేస్తున్నారని, దీనివలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకొని జరుగుతున్న పనులపై పర్యవేక్షించి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎడ్ల వెంకన్న పార్థివ దేహానికి విప్ నివాళి..



నవతెలంగాణ -కురవి
నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న మృతి విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రునాయక్ వారి నివాసం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రమ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, కురవి మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, ఆమెరా మోహన్‌రావు మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ తదితరులు పాల్గొన్నారు

ఎడ్ల వెంకన్నకు ఘన నివాళులు..
ప్రతి కార్యకర్తను తన గుండెలో చూసుకుంటానని హామీ..
రాష్ట్ర ఫైనాన్స్‌కమిషన్ డైరెక్టర్ నెహ్రూనాయక్



నవతెలంగాణ -కురవి
మండలంలోని నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న స్వర్గస్థులయ్యారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియపరిచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని వేళలా వారికీ అండగా వుంటా అని హామీ ఇచ్చినారు.ప్రతి కార్యకర్తను తన గుండెల్లో చూసుకుంటారని భరోసా ఇచ్చి వెళ్లారు.

ఎడ్ల వెంకన్న భౌతికాయానికి మండల జర్నలిస్టులు ఘన నివాళులు..

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నల్లెల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న శనివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల జర్నలిస్టులు పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) దాడుల నియంత్రణ కమిటీ కో-కన్వీనర్ సహదేవ్ బేతమల్ల, మండల ప్రధాన కార్యదర్శి తేజవత్ ప్రమోద్ నాయక్, ఉపాధ్యక్షుడు గండమల్ల రోశయ్య, యూనియన్ సభ్యులు కొప్పుల శ్రీనివాస్,పెద్దబోయిన శ్రీశైలం, ఉపేందర్, నాగేశ్వరరావు, నవీన్, అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి మల్లయ్య, నాయకులు చిన్నం గణేష్, గాంధీ నాయక్, కోమిరా శ్రీనివాస్, తోట నారాయణ, బండి ఉప్పలయ్య తేజావత్ మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు..

ఎడ్ల వెంకన్నకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు..

కురవి మండలంలోని నల్లెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కురవి మండల సీనియర్ నాయకులు ఎడ్ల వెంకన్న స్వర్గస్థులయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్, మండల నాయకులు వృద్దుల మహేందర్ రెడ్డి వారి నివాసం వద్దకు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. .ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియ పరిచి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

హైడ్రా ఓ ఐడ్రామా .. దానికి చట్టబద్ధత లేదు..
విలేకరులసమావేశంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు

నవతెలంగాణ-మరిపెడ
హైడ్రా ఓ ఐడ్రామాని దానికి ఎలాంటి చట్టబద్ధత లేదని జీవో ఇచ్చినంత మాత్రాన అది చట్టం కాదని, అట్లాగే వరద బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిర్దిష్టమైన నివేదికలు లేవని నేటికీ కేంద్ర ప్రభుత్వానికి రిపోర్ట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, రూ.50 లక్షల సభ్యత్వంతో బిజెపి టార్గెట్ పూర్తి చేయాలని భావిస్తుందని హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బిగెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వమాట్లాడారు. హైడ్రాకు ఎలాంటి చట్టబద్ధత లేదని విమర్శించారు. ఇప్పటికైనా హైడ్రా డ్రామాలు ఆపాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన హితవు వు పలికారు. ఈసమావేవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె రాంబాబు, సుదర్శన్ రావు, జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మవరపు వెంకన్న, డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భూక్య సంగీత, టౌన్ అధ్యక్షులు భూక్య లింగం, రూరల్ అధ్యక్షులు కట్టోజ్ గంగాధర్, నాయకులు పాల్వాయి భాస్కర్, సుధాకర్ నాయక్, జగన్, హుస్సేన్, తప్పెట్ల రాములు, శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
సోమవారం సెప్టెంబర్ 30, 2024
www.navatelangana.com

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన జంగ వీరమల్లు ఆదివారం మతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, నాయకులు సురేందర్‌రావు, సతీష్‌రావు, అజయ్‌రావు, వంగ సాయికష్ణ, పోకల శంకర్, బుధే కుమార్, నరెడ్ల సూరయ్య, పూర్ణచందర్, బొట్ల వెంకన్న పాల్గొన్నారు.



పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వర్‌రావు వీరమల్లు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, రంగు కుమార్, ఉపసర్పంచ్ అదొండ బిక్షపతి, కొండ వెంకటేశ్వర్లు, రంగు కుమార్ (పర్టిలైజర్), యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-రాయపర్తి

జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పిట్టల వెంకటేష్‌తో జఫర్గడ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన శ్యామలను గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేశారు. వారికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉంది. గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో వెంకటేష్ కాళ్లు పూర్తిగా చచ్చుబడిపోయాయి. నాటి నుంచి కుటుంబ బాధ్యతలు మోస్తూ ఉన్న శ్యామల ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో శనివారం మధ్యాహ్నం తన ఇంటి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఆదివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మతి చెందింది. మతురాలి తల్లి శోభ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏఈఓలకు పని భారం తగ్గించాలి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే చేయాలని ఏఈఓలను ప్రభుత్వం ఆదేశించడం శుభ పరిణామని, కానీ ఏఈఓల పని ఒత్తిడి, ఇబ్బందులను అర్థం చేసుకోవాలని సామాజిక జాతీయ భావ పరివర్తకుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. నెక్కొండలో విలేకరులతో శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ పంటలను సర్వే రిపోర్టులను ప్రభుత్వానికి సమర్పించడంలో ఒక్కొక్క ఏఈఓకు సుమారు పది వేల ఎకరాలుపైగా వ్యవసాయ పంట భూములకు వెళ్లి సర్వే చేయడం కష్టతరమని, పంటలను నీళ్లలో వెళ్లి అప్లోడ్ చేయడం సిగ్నల్ లేకపోవడం, అప్లోడ్ అవుతుందో, లేదో తెలియని పరిస్థితులు ఉన్నందున ప్రభుత్వం వ్యవసాయ విస్తరణాధికారుల సమస్యలను దష్టిలో ఉంచుకొని ఒత్తిడిని తగ్గించాలన్నారు. మహిళ ఏఈఓలకు మరింత ఇబ్బందికరమని అన్నారు.



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్

నవతెలంగాణ-ములుగు

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బండి నర్సయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన ఏఐటియుసి జిల్లా సమితి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా పని చేస్తూ కార్మికులకు అనుకూలమైన 44కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4, కోడ్స్‌గా చట్టాలను కుదించిందని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్, వడి సారయ్య, కొక్కుల రాజేందర్, సామల రమ, జనగాం శోభ, తోట సంపత్, గుర్రం రమేష్, శ్రీనివాస్, కొక్కుల గోపి తదితరులు పాల్గొన్నారు.

నల్లెల్ల కుమారస్వామి సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి మొదటి జయంతిని ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్, దనసరి సూర్య మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కుమారస్వామి చేసిన కృషిని కొనియాడారు. పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, జీవంగత నల్లెల కుమారస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు



పాలు, పండ్లు పంపిణీ చేశారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ మౌనం పాటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, పిఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర, బెజ్జూరి శ్రీనివాస్, ముజఫర్ హుస్సేన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : నల్లెల కుమారస్వామి జయంతి వేడుకలను మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబాయి వద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హిదాయాతుల్లా, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, ముత్తినేని ఆదినారాయణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చాదా మల్లయ్య, తుడి భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్ -19 క్రికెట్లో మహబూబ్‌నగర్, వరంగల్ జట్ల ముందంజ

నవతెలంగాణ-వరంగల్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వరంగల్ కేంద్రంగా జరుగుతున్న అండర్-19 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో పూల్ ఏ విభాగంలో జరుగుతున్న లీగ్ పోటీల్లో వరుసగా రెండు మ్యాచ్ గెలిచిన మహబూబ్ నగర్ జట్టు అగ్రస్థానం చేరి నాక్ అవుట్ పోటీలకు చేరింది, సోమవారం కోమటిపల్లి గ్రౌండ్‌లో వరంగల్ , నల్గొండ జట్ల మధ్య గెలిచిన జట్టు పూల్ ఏ నుండి నాక్ అవుట్ దశకి క్వాలిఫై అవుతుంది, కాగా మొగిలిచర్ల గ్రౌండ్ లో మహబూబ్ నగర్ జట్టు మెదక్ తలపడనుంది.

వరంగల్ జట్టుకు 109 పరుగుల ఘనవిజయం

మొగిలిచర్ల క్రీడామైదానంలో వరంగల్, మెదక్ జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ జట్టు నిర్ణీత 50 ఓవర్లు గాను 49.2 ఓవర్లు ఎదుర్కొని 219 పరుగులు చేసి మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే అల్ అవుట్ అయింది. 220 భారీ పరుగుల లక్ష్య చేదనలో బరిలోకి దిగిన మెదక్ జట్టు 29.4 ఓవర్లు ఎదుర్కొని కేవలం 110 పరుగు చేసి అల్ అవుట్ కావడం తో 109 పరుగుల తేడాతో ఓటమి చెందింది. వరంగల్ జట్టు అల్ రౌండర్ వితీష్ 31 పరుగు చేసి 3వికెట్లు తియ్యగా, మరో అల్



రౌండర్ రిష్యంత్ 31పరుగులు చేసి 3 వికెట్లు చేసి మెదక్ జట్టు ఓడించడంలో కీలక భూమిక పోషించారు.

88 పరుగుల తేడాతో మహబూబ్ నగర్ జిల్లా విజయం

కోమటి పల్లి గ్రౌండ్లో జరిగిన మరో మ్యాచ్‌లో మహబూబ్ నగర్, నల్గొండ తలపడగా టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన మహబ్ నగర్ జిల్లా జట్టు నిర్ణీత 50ఓవర్లు గాను 8 వికెట్ల నష్టానికి 186 పరుగు చెయ్యగా ఓపెనర్ బ్యాట్స్మెన్ 2 సిక్సర్స్ 6 ఫోర్స్ సహాయంతో 71పరుగులు చేసి కీలక భూమిక వహించాడు, 187 పరుగుల లక్ష్య చేదనలో బరిలోకి దిగిన నల్గొండ జట్టు కేవలం 32 ఓవర్లు ఎదుర్కొని 98 పరుగులకే అల్ అవుట్ కావడంతో మహబూబ్‌నగర్ జట్టు 88పరుగులతో గెలుపొందింది.

ఎమ్మెల్యే నాగరాజుపై నిందలు సరికాదు

కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై నిందలు వేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జిల్లా దళిత కాంగ్రెస్ పార్టీ పక్షాన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు ఎక్కడా ఎమ్మార్పీఎస్‌ను కానీ, ఏబీసీడీ వర్గీకరణ విషయంలో గానీ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. జేఏసి, ప్రజా సంఘాల నాయకులు బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ఉచ్చులో పడి నిరాధారమైన ఆరోపణలు చేయడం



మానుకోవాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ తుమ్మల రవీందర్,మాజీ ఎంపీటీసీ సురారపు నిరంజన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తూల్ల రవి, కొండేటి బాలకష్ణ, ఎస్సీ సెల్ నాయకులు హన్మకొండ సుధాకర్, చిటూరి రాజు, నందిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండకు చెందిన దబ్బెట విజేందర్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించారు.ఈ క్రమంలో పర్వతగిరి ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆదివారం మతుని సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి చెందిన డప్పు కళాకారులను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అభినందించారు. మహబూబాబాద్ జిల్లాలోని గోరుగట్ల తండాలో ఓ వ్యక్తి మృతి చెందగా అతని అంత్యక్రియలకు డప్పు కొట్టడానికి చెన్నారావుపేట మండల డప్పు కళా బందం వెళ్లింది. డప్పు కళాకారులు చేసిన విన్యాసాలు చూసి ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు మేకల రాజు, హరీష్, శ్రీధర్, రాజు, కుమార్, మహేందర్, కష్ణ, దయాకర్, ఐలయ్య, రాకేష్, గణేష్, కవి, గాయకుడు బరిగేల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శిని నియమించాలి

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట గ్రామానికి పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని చెన్నారావుపేట మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కంది కృష్ణారెడ్డి కోరారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి ఫిర్యాదు చేసినట్లు ఆయన ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామంలో ఐదేండ్లుగా పర్మినెంట్ పంచాయతీ కార్య దర్శులు లేరని, ఇన్ చార్జిలతో కాలం వెళ్లదీస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వెంటనే పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శిని నియమించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహించాలి

నవతెలంగాణ-మంగపేట

ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో కూడా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజమళ్ల సుకుమార్ కోరాడు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రానికి మంగపేట,ఎటునాగారం, కన్నాయి గూడెం, వాజేడు, వెంకటాపురం వంటి మండలాలు దూరంగా ఉన్నాయని అన్నారు. అయితే మండల కేంద్రాల్లో కూడా ప్రజావాణి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
7
జనగామ
సోమవారం సెప్టెంబర్ 30, 2024 www.navatelangana.com



కుల నిర్మూలన కార్యక్రమాలను నిర్వహించాలి

నవతెలంగాణ-బయ్యారం:

మహాత్మ జ్యోతిబాయి పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 24 నుండి 30 వ తేదీ వరకు వరకు కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం మండలంలోని బాలాజీపేట గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతులు సమాజంలో వెనకబడిన వర్గాలకు చదువు నేర్పించే క్రమంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారని అయినప్పటికీ పట్టుదలతో సావిత్రిబాయి పూలే దళితులకు, వెనుకబడిన వర్గాలకు చదువుని బోధించడం జరిగిందని తెలిపారు. సమాజంలో దళితులు అనేక రకాల అవమానాలను వివక్షతను, అణిచివేతను అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని, ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ దళితుల పై దాడులు ఆగడం లేదన్నారు. మతోన్మాద బిజెపి దేశంలో దళితుల పట్ల తీవ్రమైనటువంటి వివక్షతను ప్రదర్శిస్తుందని వారి పై అనేక రకాల దాడులు చేస్తుందన్నారు. సమాజంలో మనుషులందరూ సమానమని కాని ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారతదేశంలో ఏర్పడినప్పటి నుండి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు సాగుతూనే ఉన్నాయని, అటువైపుగా ప్రజలందరూ ఆలోచించాలని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు తోకల వెంకన్న, రామచంద్రుల మురళి, రాందాస్, ఎర్రమళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎటీఎఫ్ నూతన మండల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ (ఎటీఎఫ్) మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మండలంలోని గోపాలపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన సమావేశం లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జబ్బా వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా కబ్బాకుల వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఊకే సారంగపాణి, మహిళా కార్యదర్శిగా ఉండం శోభారాణి, కోశాధికారిగా ఎట్టి రాము దొరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈఎన్నికల్లో రాష్ట్ర బాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, వాసం నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిద్ధబోయిన జోగయ్య, బయ్యారం మండల బాధ్యులు గీతపల్లి కృష్ణ, చుంచు రవీందర్, పూనెం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివాసి ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం, సమాజ చైతన్యానికి కృషి చేస్తామని తెలిపారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన కొమ్ము రామచందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనతోపాటు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వతరగతి చదివిన స్నేహితులు మృతుని కుటుంబానికి అండగా నిలవాలని తలిచారు. అనుకున్నదే తడవుగా స్నేహితులతో మాట్లాడి రూ.20 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. సదరు మొత్తాన్ని భార్య రమ, కుమారులు శ్రీకాంత్, రాజులకు అందజేశారు. సహాయం చేసిన వారిలో దీకొండ శ్రీనివాస్, వెంకటరమణ, కలిరెడ్డి, ఎద్దు కొమురెల్లి, సారయ్య, బాదం వెంకన్న శ్రీనివాసచారి, సునీత, సంధ్యారాణి, కుమారస్వామి, వెంకటరెడ్డి, రమేష్, ఐలయ్య, పద్మ హేమలత, నవీన్, సంపత్, వెంకటేశ్వర్లు, రాజు, ఉమారాణి, కవిత, సోమనరసయ్య, రామ్మూర్తి, ప్రవీణ్,, కొమ్ము అరుణ. శ్రీలత, రమలు ఉన్నారు.

మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గంధసిరి యాదగిరి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు రూ.ఐదు వేలు ఆర్థిక సాయంగా యూపీఎస్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం అందించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సాయిలు తెలిపారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆయన ఉపాధ్యాయ వృత్తికి వన్నే తెచ్చిన వ్యక్తి అని అన్నారు. విద్యార్థి కోసం ఎంతగానో కృషి చేసి ఎంతోమందికి వివిధ రంగాలుగా ఉపాధి కలిగించేందుకు విద్యార్థులకు విద్యాబోధన చేసినటువంటి గొప్ప వ్యక్తి ఇటీవల మరణించడం ఎంతో బాధాకరమనిన్నారు. ఆకుటుంబాన్ని ఆదుకునేందుకు యూపీఎస్ శ్రీరామగిరి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం తమ వంతుగా రూ.5వేలు ఆర్థికసాయంగా అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎ.విలీమస్, పి.భాగ్యమ్మ, పి.యాదగిరి, బి.కవిత, జి.శ్రీనివాస్‌రెడ్డి, కె.నరసింహారెడ్డి, సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.



షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తొర్రూరు



వచ్చేనెల 2 నుంచి 5 వరకు జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు తొర్రూరు సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు మండలంలోని జరిగిన అండర్-19 విభాగంలో ఎంపికై రాష్ట్ర స్థాయికి బానోత్ మధు, లూనావత్ హరికృష్ణ లు అర్హత సాధించారని తెలిపారు. సిద్ధార్థ హై స్కూల్ యాజమాన్యం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుల రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపిలునిచ్చారు. ఆదివారం మండలంలోని అక్కపెల్లిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభలో సీనియర్ పార్టీ సభ్యులు యారా సంజీవ జెండా ఆవిష్కరించారు. మహాసభకు అనుముల ఎల్లయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కావాలన్నారు. పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, ఆ ప్రభుత్వం అవలంభిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కార్మికులు పని చేస్తున్న కంపెనీలల్లో ఉద్యోగ భద్రత లేక, కనీస వేతనం అమలు గాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర ప్రకటించకపోగా మధ్య దళారి వ్యవస్థతో రైతులు మోసపోతున్నారన్నారు. గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ కాలంలో మానవ హక్కులు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) పార్టీ అక్కపల్లిగూడెం గ్రామ కార్యదర్శిగా యారా మోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒకటవ శాఖ కార్యదర్శిగా అనుముల ఎల్లయ్య, రెండవ శాఖ కార్యదర్శిగా మేడిద కుమార్, గ్రామ కమిటీ సభ్యులుగా పైడిపల్లి ఎల్లయ్య, అశోక్, యారా కుమార్, చేన్నోజు నారాయణలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మాజీ సర్పంచ్ కడుదుల జ్యోతినర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాపురం మహేందర్

నవతెలంగాణ-జనగామ

సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ విమర్శించారు. ఆదివారం సీపీఐ(ఎం) గబ్బెట గ్రామ శాఖా మహాసభ ఇంజ వెంకటస్వామి అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా గంగాపురం మహేందర్ పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) జెండాను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పోష బోయిన అంజయ్య ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మహేందర్ మాట్లాడుతూ స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో రూ.15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేకమంది పెద్దలు పారిపోయారని చెప్పారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నా అరికట్టడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు రాకపోగా పది సంవత్సరాల కాలంలో కాలంలో సుమారు 18 లక్షల ఉద్యోగాలను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా పేదోడు సొంతింటి కల గానే మిగిలిపోతుందన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు ఇస్తామన్న హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభలో గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా రెండవసారి ముక్కెర నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఇంజ వెంకటస్వామి, వంగ సత్తిరెడ్డి, పోష బోయిన అంజయ్య ముక్కెర తిరుపతి, జిట్టబోయిన సోమన్న, ముక్కెర సోమన్న, కొండెబోయిన కనకరాజు, పోష బోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి



.సీపీఐ(ఎం)మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

మండలంలోని కోమటిగూడెం, రంగరాయిగూడెం గ్రామాలతో పాటుగా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం కోమటిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ మహాసభ మారబోయిన మల్లయ్య అధ్యక్షతన జరిగింది. సీనియర్ పార్టీ సభ్యులు ఈదునూరి రామస్వామి జెండావిష్కరణ చేశారు. ముఖ్య అతిథులుగా పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడేపాక యాకయ్యలు పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ఈ రెండు గ్రామాల ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు చదువుకోలేక పోతున్నారన్నారు. జిల్లా కేంద్రం నుంచి రఘునాథపల్లి, కంచనపల్లి, కోమటి గూడెం, రంగాయిగూడం, ఇప్పగూడెం మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కోమటిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మించాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ సరిగా లేదని, సీసీ రోడ్లు పూర్తిస్థాయిలో వేయాలన్నారు. అన్నారు. పశువైద్యశాల నిర్మించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కోమటిగూడెం సీపీఐ(ఎం) గ్రామ శాఖా కార్యదర్శిగా ఈదునూరి యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి యాకయ్య, పల్లెపురవి లింగనబోయిన లింగయ్య, కె రాజు, మోష తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయం



గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

గత ప్రభుత్వం మహబూబాబాద్ పట్టణ శివారు బాబునాయక్ తండాకు చెందిన భూములను కలెక్టరేట్ నిర్మాణం కోసం అక్రమంగా లాక్కున్న విధంగానే మళ్ళీ ఈప్రభుత్వం బాబు నాయక్ తండాకు చెందిన రైతుల భూములను లాక్కోవాలని చూడడం అన్యాయమని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీరామ్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపీ మంత్రులు ఇట్టి విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా జోక్యం చేసుకుని రైతులకు అండగా నిలబడాలని లేనిచో గిరిజన జిల్లాలో గిరిజన ప్రజల దృష్టిలో చరిత్రహీనులుగా మారిపోతారని హెచ్చరించారు, ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన మహబూబాబాద్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల భూములను అక్రమంగా లాక్కోవడం గత పాలకులకు, ఈపాలకులకు పరిపాటగా మిగిలిందని గిరిజన భూములను లాక్కుంటే గత పాలకులకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని శ్రీరామ్ నాయక్ హెచ్చరించారు తరతరాలుగా మహబూబాబాద్ శివారులోని 551 లో పట్టాలు ఉండి గిరిజనులు తమకు పట్టాలు కలిగి ఉన్న భూములపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అట్టి భూములను ఎటువంటి నోటీసులు ఏమీ లేకుండా వారికున్న అరకొర సాగు భూములను దొంగ చాటుగా అప్పటి కలెక్టర్ శశాంక, అప్పటి ఎస్పీలు ఇద్దరు కలిసి గిరిజనుల భూమిని అక్రమంగా హెూంగార్డ్స్ నివాసస్థలాల కోసం కేటాయించారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ చట్టాన్ని, హక్కుల్ని కాలరాస్తూ చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, గిరిజనుల భూములను అక్రమంగా లాక్కుంటున్న అధికారులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. గిరిజన జిల్లాలో గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని గత పాలకుల నిర్వాకం వల్ల ఈజిల్లాలో వందల ఎకరాల భూములు ప్రభుత్వ కార్యాలయాల పేరుతో గిరిజనులు పోగొట్టుకున్నారన్నారు. అట్టి రైతులకు కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వకుండా గిరిజనులను అన్యాయం చేశారని అదే అన్యాయాన్ని ప్రస్తుత ప్రభుత్వం మరొకసారి గిరిజన భూమి లాక్కొని ఆ ప్రభుత్వం చేసిన తప్పులనే చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి తప్పుడు పనులు కనుక చేస్తే గత పాలకుల పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లాలో గిరిజన ఎమ్మెల్యే, ఎంపీలు తక్షణమే జోక్యం చేసుకొని గిరిజనులకు రక్షణగా ఉండాలని, గిరిజన భూములు గిరిజనులకు చెందే విధంగా తక్షణమే జోక్యం చేసుకొని గిరిజనులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు. రాబోయే నాలుగైదు రోజుల్లో గిరిజనుల భూమి గిరిజనులకు చెందేవిధంగా చేయాలని లేనిచో పెద్ద ఎత్తున అన్ని గిరిజన సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈసమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, రాష్ట్ర నాయకులు భూనోత్ వెంకన్న నాయక, భూక్యా హరినాయక్, హేమానాయక్, సీతారంనాయక్‌లు పాల్గొన్నారు.



జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జూనియర్ పోటీలకు 'కూనూరు' విద్యార్థులు

నవతెలంగాణ-జఫర్‌గడ్:

జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జూనియర్ బాలబాలికల ఎంపిక క్రీడలు నిర్వహించారు. మండలంలోని కూనూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుచున్న సుతారి రిషిత, డి.అక్షయ, వేముల హేమంత్ (10వ తరగతి)లు ఎంపికయ్యారు కాగా పల్లె గౌతమి (9వ తరగతి)స్టాండ్ బై గా ఎంపికయ్యారని, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకంగా ఎంపిక చేసిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షులు అయోధ్య, జనగామ జిల్లా కోశాధికారి కాటం రాజిరెడ్డిలు ఫిజికల్ డైరెక్టర్ కతజ్ఞతలు తెలిపారు. ఇట్టి క్రీడాకారులు 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు జేఎన్ఎస్ స్టేడియంలో క్యాంపుకు హాజరు కావాలి. తదనంతరం 4వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జఫర్‌గడ్ మండల విద్యాధికారి ఎండీ.పర్వేజ్, ఉపాధ్యాయ బందం అభినందించారు.

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్‌కు పరామర్శ..



నవతెలంగాణ-కొత్తగూడ

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాతృ మూర్తి వట్టం సమ్మక్క ఇటీవల అకాల మరణం చెందారు. ఐటీడీఏ పీసా కో- ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ కొత్తగూడ, గంగారం, గూడూరు పీసా మొబలైజర్స్ గట్టి సత్యనారాయణ , ఈక సురేందర్, ఆగబోయిన సమ్మయ్య, మూడు మండలాల పీసీ కమిటి సభ్యులు 56 మంది తో పాటు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్క యాదగిరి, పూనేం సందీప్ కుమార్, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కొత్తగూడ, ఆదివాసీ ఉద్యోగ సంఘా రాష్ట్ర జీసీసీ ఉపాధ్యక్షుడు బుర్క యాకయ్య, దొర పటేళ్ల సంఘ నాయకులు వట్టం శ్రీను బాబు తది తరులు పరామర్శించారు.

వనప్రేమి -జనప్రేమి ఆధ్వర్యంలో స్వచ్ఛత-హీ-సేవా



నవతెలంగాణ-కొత్తగూడ

భారత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛత-హీ సేవా-2024 పక్షోత్సవాలను పురస్కరించుకోని వన ప్రేమి-జన ప్రేమి ఆధ్వర్యంలో కొత్తగూడ మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో చెత్త చెదారం క్లీన్ అండ్ గ్రీన్ చేయడం జరిగింది. ఈసందర్భంగా వన ప్రేమి-జనప్రేమి వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ అక్టోబర్ 2 తరువాత భారత జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛతా హీ-సేవా కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం కావున ప్రతి ఒక్కరు మన ఇంటి పరిసరాలను, ఓపెన్ ప్లేస్ లను పాఠశాలలను, ప్రభుత్వ కార్యాలయాలను, హాస్పిటల్స్ అన్నింటిని పరిశు భ్రంగా ఉంచుకున్నప్పుడే రాష్ట్రం, దేశం క్లీన్ అండ్ గ్రీన్ ఆరోగ్యవంతమైన, బలమైన భారతవని నిర్మితమవుతుందని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ మిత్రులు పెనుక లక్ష్మయ్య, తాటి సూరయ్య, జోగా సంపత్, ఈసం సమ్మయ్య, సిద్ధబోయిన సునీత, మద్దెల నాగేశ్వర్ రావు, వాసం నాగయ్య, ఎంఆర్‌సీ ఇన్‌ఛార్జ్ బాయ్ ఎంపెల్లి రమేష్, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఏకాగ్రత



నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండలలోని కల్వల గ్రామంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో యోగా తరగతులు జె.సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులలోని ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించుటకు యోగా తరగతులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సోమయ్య ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షులుగా గుగులోతు కిషన్ నాయక్

నవతెలంగాణ-బయ్యారం:

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం తెలిపారు. ఆదివారం టీపీటీఎఫ్ కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, సహాయ అధికారిగా బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గుగులోతు కిషన్, ప్రధాన కార్యదర్శిగా ఎం.భవసింగ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈసమావేశంలో ఆర్.ప్రవీణ్, ఎస్‌కే. మీరా, కె. హనుమంతు, ఆర్.వెంకటేశ్వర్లు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.